గురువారం
25.9.2025
సంపుటి : 22
సంచిక : 06
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

### హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిపిసి ప్రారంభం

### హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ➤ 2వ పేజిలో..

## ఉప్పాడ మత్స్యకారుల

# సమస్యలపై దృష్టి

- మత్స్యకారులు, అధికారులు, నేతలతో కమిటీ
- అసెంబ్లీ కారణంగా ఇప్పడే రాలేపోతున్నా
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



**అమరావతి, (నినాదం):** ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణ యించాం. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం ➤ 2వ పేజిలో..



ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు.

## హిందూపూరంలో

# చేనేతలకు భరోసా

- ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ
- స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు
- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత



**అమరావతి, (నినాదం):** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దు స్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ➤ 2వ పేజిలో..

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

### రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్



**న్యూఢిల్లీ, (నినాదం):** అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది.



## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

### మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం

### సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, (నినాదం) :** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని

# అమరావతిపై వైకాపా కుట్రలు

- మూడు రాజధానుల పేరిట ముక్కలు
- వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా
- త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ



**అమరావతి, (నినాదం):** అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నా యన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు ➤ 2వ పేజిలో..

## బీహార్ ఎన్నికలతో మోడీ

# పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజే షన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ➤ 2వ పేజిలో..

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్



- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

**హైదరాబాద్, (నినాదం):** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. ➤ 2వ పేజిలో..

## బిజెపి క్రమంగా

# బలపడుతోంది



- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక ➤ 2వ పేజిలో..

## బిజెపి క్రమంగా బలపడుతోంది

అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొంకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్‌సిఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరా బాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్‌సిఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

## గ్రూప్-1 విజేతలకు ఊరట

**హైదరాబాద్ :** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్ ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు

చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# హిందూపూరంలో చేనేతలకు భరోసా

అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు.

సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించ నున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్ల తో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డా రు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

# రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

### రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు - కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

**కాకినాడ:**తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు.




వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు.

దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటుంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరిచింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతో పాటు హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంత ర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకా రుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది - చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా - ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు - కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్ : కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం

**ఇళ్ల స్థలాల సాంకేతిక సమస్యను పరిష్కరిస్తాం**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడ బోదని జర్నలిస్టుల ఇండ్ల ,హెల్త్ కార్డుల సమస్యలపై నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి హజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిజం సమాజంలో గౌరవప్రదమైన వృత్తి అని, ప్రజాస్వామానికి నాలుగో స్తంభంగా జర్నలిజం పిలువ పడుతుందని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో గాంధీ లాంటివారు పత్రికలు స్థాపించి జర్నలిజం ద్వారా ప్రజలలో మార్పు తీసుకువచ్చారని, అలాంటి ప్రతిష్టాత్మకమైన వృత్తిలో జర్నలిజం సమాజాన్ని మేలుకొలపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తుందని, జర్నలిస్టులు టెక్నాలజీని ఒక విప్లవమైన శక్తిగా మార్చాలని ఆలోచనతో ఉన్నప్పటికీ పెన్ను విలువ ఎప్పటికీ తగ్గదని వెల్లడించారు. అసలు సిసలైన వార్తలు రాసి జర్నలిస్టులు సమాజం లోని రుగ్మతలను రూపుమాపాలని, ప్రభుత్వాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలు రాసి శాస్త్రీయమైన సాంకేతికని జోడించి ప్రజలకు మేలు చేకూర్చేలా చూడాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే ఒక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కొంతమంది సొంత కథనాలు రాయలేదని మీడియాపై అక్కసు వెళ్లబోయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టులకు అవసరమైన ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, తెలంగాణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, తాటికొండ కృష్ణ ,రాష్ట్ర కార్య దర్శిలు చంద్రశేఖర్, రఘు ,బిక్షపతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా 3వ మహా మహా సభలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రం సతీష్ కుమార్, కార్యదర్శిగా గుజ్జ సారేశ్వర్, కోశాధికారిగా మండల రాంబాబు తో పాటు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలుగా టి. దుర్గయ్య, సామల ధనుంజయ, సుంకరి శ్రీధర్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా చింతల కుమార్ యాదవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కొలుగూరి సంజీవరావు, లతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి రహీం, నామాల రమేష్, కాల్వేరు లచ్చయ్య, అంగడి గణపతి తదితరులు ఎన్నికయ్యారు.

**తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నిక**

తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా బండి కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బొంగోని తిరుపతి, కోశాధికారిగా ఏనుగుల భాస్కర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా రొంటాల శంకర్, లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R DISTRICT, AT: HAYATHNAGAR**
**OS NO 756 OF 2025**

Between:
1. Vempati Gopala Krishna, S/o Late V. Sundara Satyanarayana, Aged about 63 years, Occ: Retired Employee, H. No 21-562-6, Varanasi House, Parasu Peta, Machalipatnam, Krishna District-A.P.
2. Vempati Venkata Ramu, S/o Late V. Sundara Satyanarayana, Aged about 61 years, Occ: Pvt. Employee, H. No 1-1-37, Nazarpet, Near Gosala Tenali, Tenali, Guntur District-A.P.

**Represented by their SPA holder Pujari Raju,** S/o Pujari Rangaiah, Aged about 45 years, Occ: Business, R/o HNo1-51, Gandicheruvu, Hayathnagaar, Ranga Reddy District. **...Plaintiffs**

AND

1. Tahsildhar (MRO), Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. All Concerned **...Defendants**

Whereas the above Plaintiffs filed the suit for legal heirs of Late Smt Vempati Yashoda, W/o Late V. Sundara Satyanarayana and her open plot No 349, admeasuring 300 Square Yards in survey No 585, 586, 589 and 590, situated at Pedda Amberpet village, Hayathnagar Mandal (Now Abdullapurmet Mandal), Ranga Reddy District vide OS No 756/2025 on the file of I Additional Junior Civil Judge, R.R District, At: Hayathnagar. in which all concerned are arrayed as Defendant No.2, therefore please take this notice who have concerned about legal heirs of above said Late Late Smt Vempati Yashoda, W/o Late V. Sundara Satyanarayana and if any objections to her open plot No 349, admeasuring 300 Square Yards in survey No 585, 586, 589 and 590, situated at Pedda Amberpet Village, Hayathnagar Mandal (Now Abdullapurmet Mandal), Ranga Reddy District and the above suit is posted for your appearance on 10-10-2025 and cause your appearance either personally or through a duly instructed Counsel on the above said date at 10.30 A.M before the above mentioned Court, otherwise the Court will be decided the suit ex parte.

**SUIT SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of open plot No 349, admeasuring 300 Square Yards in survey No 585, 586, 589 and 590, situated at Pedda Amberpet Village, Hayathnagar Mandal (Now Abdullapurmet Mandal), Ranga Reddy District.
North: Plot No 350, East: Plot No 348, South: 30' feet wide road, West: 30' feet wide road

**//By Order of the Hon'ble Court//**
K. MALLIKARJUN Advocate
Flat No 502, 5th Floor, Sai Bhavana Heights, Block No 4, Arunodaya Nagar Beside GST Office,
Nagole, Hyderabad-500 068
Cell No.98492 40242

**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై-400051, టెలి: 022 4241 0400 , 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction, బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, ఎల్లందు, పిన్-507123. అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, ఇం.నెం. 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్, వైరా రోడ్డు, ఖమ్మం-507001.

**అనుబంధము-4ఎ (రూల్ 8(5) & 8(6) & 9(1) నిబంధనలను చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తనఖాపెట్టబడినవి/చార్జ్ చేయబడినవి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తులను భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది, రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుంచి బకాయిలను రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను **"ఎక్కడైతే ఉన్నదో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎలాగైతే ఉన్నదో అలాగే"** ప్రాతిపదికన దిగువ పేర్కొన్న పట్టికలో చూపిన వివరాలకు అనుగుణంగా **31.10.2025** తేదీన ఉ. **11.00** గం॥ల నుండి సా. **05.00** గం॥ల వరకు ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును. రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) యొక్క వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క వివరణ మరియు తెలిసిన తాకట్టులు, స్వాధీనతారకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల తదితర వివరాలు దిగువ చూపబడినవి.

| రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు /హామీదారులు/తనఖాదారుల పేరు | 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం తేది & మొత్తం | స్వాధీనతా తేది & రకం | ఆస్తి వివరణ | ధరావత్తు (ఇఎండి) యొక్క వివరాలు | వేలం తేది & సమయం | సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1) తోకల కవిత భర్త సంపత్, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: షీప్ ఫోమ్, నెం. 5-153/ ఎ, జయ్యారం (గ్రా॥), చిన్న గూడూరు (మం॥), వరంగల్- 506104. సెల్: 9618029429.<br>2) చౌల సంపత్ తండ్రి బుచ్చయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: SGT, MPPS, మన్నెగ్ జయ్యారం, నెం. 5-153/4, జయ్యారం (గ్రా॥), చిన్నగూడూరు (మం॥), వరంగల్-506104. సెల్: 9963950726.<br>3) బత్తిని మహేష్ గౌడ్ తండ్రి వెంకన్న, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: ఆర్టిసన్ గ్రేడ్-1, ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ, 132/33 కెవిఎస్ఎస్, డోర్నకల్, నెం. జయ్యారం (గ్రా॥), చిన్నగూడూరు (మం॥), వరంగల్-506104. సెల్: 8074985513.<br>4) బదావత్ కిరణ్ తండ్రి హరియ, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: ఆర్టిసన్ గ్రేడ్-2, 132/33, ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ, కెవిఎస్ఎస్, డోర్నకల్, రాజుతాండ, డోర్నకల్, వరంగల్-506381. సెల్: 9553388868. | 13.03.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ. 70,04,980/-** (రూపాయలు డెబ్బై లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఎనభై మాత్రమే) రుణ ఖాతా నెం. **MABOBTF2109210004** క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన తదుపరి వడ్డీ + చార్జీలు. డిమాండ్ నోటీసు తేది: **13.03.2023** (గౌరవనీయులైన **CJM మహబూబాబాద్ CRL. MP NO: 587/2024** ప్రకారం చెల్లించవలసిన మొత్తం **రూ. 80,08,753/-** (రూపాయలు ఎనభై లక్షల ఎనిమిది వేల ఏడు వందల యాభై మూడు మాత్రమే) | **08.01.2025** & భౌతిక స్వాధీనం<br>తెలిసినంతవరకు తాకట్టు రుణభారాలు<br>తెలియదు | ఆస్తి హోల్డర్ పేరు: తోకల కవిత యొక్క డాక్యుమెంట్ నెం. **12554/2021,**<br>1) మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మున్సిపాలిటీ, గుమ్ముదూరు రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 115/2, 121, 122, 127//1 మరియు 127/2 లో 200 చ॥గ॥లు, 167.23 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంబు. 137 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 169, ఉత్తరం: ప్లాట్ నెం. 138, దక్షిణం: ప్లాట్ నెం. 136.<br>2) మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మున్సిపాలిటీ, గుమ్ముదూరు రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 115/2, 121, 122, 127//1 మరియు 127/2 లో 200 చ॥గ॥లు, 167.23 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంబు. 138 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 169, ఉత్తరం: ప్లాట్ నెం. 139, దక్షిణం: ప్లాట్ నెం. 137.<br>3) మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మున్సిపాలిటీ, గుమ్ముదూరు రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 113/1, 113/3, 114/1, 114/3, 116/1, 117, 118/1, 118/4 లో 200 చ॥గ॥లు, 167.23 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంబు. 284 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 291, ఉత్తరం: ప్లాట్ నెం. 285, దక్షిణం: ప్లాట్ నెం. 283.<br>3) మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మున్సిపాలిటీ, గుమ్ముదూరు రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 113/1, 113/3, 114/1, 114/3, 116/1, 117, 118/1, 118/4 లో 200 చ॥గ॥లు, 167.22 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంబు. 323 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 350, ఉత్తరం: ప్లాట్ నెం. 324, దక్షిణం: ప్లాట్ నెం. 322. | క్రింద పేర్కొన్న ఖాతా వివరాలకు RTGS/NEFT ద్వారా ఇఎండిని జమ చేయబడుతుంది. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: 6వ అంతస్తు, బిల్డింగ్ నెం. క్యూ2, అరం క్యూ పార్క్ జన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోల్, నవి, ముంబయి-400710, ఖాతా నెం. **230010200005265,** **IFSC కోడ్: UTIB0000230.** | తేది: **31.10.2025**<br>సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | ఎండి. ఇమామ్ పాష, సంప్రదించవలసిన నెం. 9849023122<br>కుమార స్వామి 9849824143.<br>కస్టమర్ కేర్ 022 -40081572<br>ఆస్తి తనిఖీ తేది: 30.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |

రిజర్వు ధర మొత్తం రూ. 36,00,000/- (రూపాయలు ముప్పై ఆరు లక్షలు మాత్రమే)
ఇఎండి మొత్తం: రూ. 3,60,000/- (రూపాయలు మూడు లక్షల అరవై వేలు మాత్రమే)
బిడ్డు పెంపుదల రూ. 10,000/- మరియు సదరు గుణిజాలలో
ఇఎండి సమర్పించడానికి చివరి తేది: 30.10.2025, సమయం: ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30/15 రోజుల నోటీసు**

రుణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తాన్ని తేదీ వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు ఇ-వేలం తేదీకి ముందు అనగా **తేది. 30.10.2025** నాటి ఇ-వేలం ప్రక్రియలు ప్రారంభమయ్యే ముందు చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నాయి. లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవరీ చేయబడతాయి.

ఆసక్తి గల బిడ్డరుదారులు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ పొందడంలో సహాయం అవసరమైతే **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించు వ్యక్తి: శ్రీ గౌరవ్ నంబుదిరి, సంప్రదించు నెం.: ఫ్యాక్స్: +91.11.42414444** మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం కార్యాలయ వేళలు మరియు పని దినాలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, ఎండి ఇమామ్ పాష, సంప్రదించు నెం. 9849023122** వారిని సంప్రదించవచ్చును.

ఎటువంటి తదుపరి కారణాలు ఇవ్వకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: **(https://eauctions.Samil.in/home)** ద్వారా నిర్వహించబడుతుంది మరియు టెండర్ సమర్పణ ప్రదేశం/బిడ్ ఫారమ్/టెండర్ ఓపెన్ & వేలం పొందడానికి, దయచేసి **https://eauctions.Samil.in/home** వెబ్‌సైట్‌ను సందర్శించండి మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడండి.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశం: ఖమ్మం
తేది: 23.09.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గిరిజన యువకుడిని చావ చితక కొడతారా

**రైతులు అంటే గిట్టని నేతలు**

**ప్రభుత్వంపై ధ్వజమెత్తిన**

**మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 24 (నినాదం):** యూరియా కోసం ధర్నా చేసిన గిరిజన యువకుడిని చావ చితక కొడతారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో దామరచర్ల మండలం, కొత్తపేట తండా లో పోలీసుల దాడిలో నడవలేని స్థితి లో ఉన్న సాయి సిద్దును ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు రవీంద్ర కుమార్, భూపాల్ రెడ్డి, భగత్ లతో కలసి పరామర్శించిన అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ రైతులు అంటే గిట్టని నేతలు ఇదేనా కాంగ్రెస్ పరిపాలన అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆటవిక, అరాచక రాజ్యం నడుస్తోంది. పోలీస్ లను అడ్డం పెట్టుకొని అరాచాక పాలన చేస్తుండు సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చెప్తే అక్రమ కేస్ లు పెట్టి దాడులు చేస్తున్నారు పోలీసులు కొత్తపేట తండా లో యూరియా ధర్నాలో పాల్గొన్నందుకు సాయి సిద్దు అనే గిరిజన యువకుణ్ణి పోలీసులు ఇంతలా కొడతారా,ఇంత దారుణం ఉంటుందా విచక్షణ రహితంగా కొట్టారు పోలీసులు. అసలు దోషులు కాంగ్రెస్ నాయకులు. హామీలు ఇచ్చి ఎగొట్టారు కాంగ్రెస్ నాయకులు..వాళ్ళను కొట్టాలి. సాయి సిద్దును కొట్టిన పోలీసులు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు అంతే కాక జిల్లా ఎస్పీ కూడా పోలీసులను వెనకేసుకొని వస్తుండు. జిల్లాలో ఎస్పీలు కూడా కాంగ్రెస్ నాయకులు లాగా పని చేస్తున్నారు. జిల్లాలో అమాయకులను కేస్ లల్లో ఇరికించి కొడుతున్నారు. రాష్ట్రంలో అరాచాక పాలన నడుస్తోంది. యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైందన్నారు. ఇంత పనికిమాలిన ప్రభుత్వం ఎక్కడ లేదు. ఈ జిల్లాలోనే యూరియా కోసం లైన్లో నిలబడి తోపులాట జరిగి గాయపడి ఓ గిరిజన మహిళ చనిపోయింది. అయినా సిగ్గు లేదు ప్రభుత్వంనికి కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు యూరియా ను. మిర్యాలగూడలో యూరియా లారీలను పక్కదారి పట్టిస్తున్నారు. ఎమ్మెల్యే లే యూరియా దందా చేస్తున్నారు. ఇప్పుడు సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న ఆ కుటుంబానికి దిక్కెవరు అని ప్రశ్నించారు .పని చేసుకోలేంతగా బాగా కొట్టారు. పోలీసుల ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్దార్థ దుర్గంపూడి నారాయణరెడ్డి చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాతి రామ్ నాయక్ విరకోటిరెడ్డి బాబయ్య తదితరులు ఉన్నారు.

# నిర్మల్ పట్టణాన్ని వరద ఇబ్బందులు తగ్గించుటకు తక్షణ చర్యలు

**నిర్మలజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం) :** నిర్మల్ పట్ట ణంలో భవిష్య త్తులో వరదలు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తా వించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వరదల నియంత్రణలో సర్వే, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్టణంలో వరదలు సంభవించ డానికి గల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నా రు. ఈ క్రమంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు, కాల్వలు, చెరువులు, నదీ వాగుల ప్రవాహ మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి, శాశ్వత రీతిలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి సర్వే %ఉ% ల్యాండ్ రికార్డ్స్ ఆర్. సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్లు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ పండగకు పకడ్బందీగా ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**





**సుల్తానాబాద్, సెప్టెంబర్24 (నినాదం):** సద్దుల బతుకమ్మ పండుగ కు పకడ్బందీగా ఏ ర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ సిబ్బందికి ఆదేశించారు. బుధవారం ఆయన సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు సద్దుల బ్రతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను ప రిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రతిష్టాత్మ కంగా జరుపుకునే బతు కమ్మ పండుగకు పకడ్బందీగా ఏర్పా టు చేయా లని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాలని అన్నారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో మున్సి పల్ సిబ్బంది అందుబా టులో ఉండాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు రాజ్ కుమార్, శానిటేషన్ సిబ్బంది శ్రా వణ్ కుమార్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజు అమ్మవారు**

**అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం**

**గోదావరిఖని సెప్టెంబర్ 24 (నినాదం):** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఉజ్జయిని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో కొలువుదీరి భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా మహంకాళి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది భవానిమాల దారులు భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఉత్సవాల్లో స్థానికులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు.



**పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank**

**బ్రాంచ్ ఆఫీస్:** అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్
6-3-865,1వ అంతస్తు, మై హోమ్ జూపల్లి, అమీర్‌పేట్, హైదరాబాద్-500038.
ఫోన్ నెం. 040-29998839, మొబైల్ నెం. 9850034405, ఇ-మెయిల్: cs4732@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్ వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన "ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది.

**సెక్యూర్డ్ ఆస్తుల యొక్క షెడ్యూల్**

| లాట్ నెం. | బ్రాంచ్ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా, ఖాతా | తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ/యజమాని పేరు (తనఖాదారుల యొక్క ఆస్తి(లు)) | ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) రావలసిన బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛనప్రాయంగా/భౌతికముగా/నిర్మాణాత్మకముగా | ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది / సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | బి.ఓ: మలక్‌పేట (068900)<br>శ్రీ పల్లపోతు వెంగళ రావ్, 4-9-526/4, ప్లాట్ నెం. 49, ఆర్‌టిసి కాలనీ, రోడ్ నెం. 6, వినాయక్ నగర్, ఫేజ్-2, హయత్‌నగర్, కెవి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 501505.<br>**Ref No: PUNBMHA59058375** | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, చేర్యాల గ్రామ పంచాయతీ, చేర్యాల గ్రా॥, స్వరూప్ నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 351 లో 145 చ॥గ॥లు లేదా 121.22 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 59 పడమటి భాగములో జి+1తో 1535.62 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల (గ్రౌండ్ ఫ్లోర్‌లో 767.81 చ॥అ॥లు & మొదటి అంతస్తులో 767.81 చ॥అ॥లు) గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 76, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 59 లోని భాగము, **పడమర:** పొరుగువారి భూమి. | ఎ) 07.08.2024<br>బి) రూ. 90,89,687.11 + 01.03.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.<br>సి) 21.10.2025<br>డి) భౌతిక స్వాధీనత | ఎ) రూ. 47,00,000/-<br>బి) రూ. 4,70,000/-<br>సి) రూ. 50,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 2 | హైదరాబాద్ సెకండ్ లాన్సర్ బ్రాంచ్ (156500)<br>**శ్రీ ఖాజా అహ్మెద్ యాకూబ్ అలి,** ఫ్లాట్ నెం. 102, పార్క్ వ్యూ రెసిడెన్సీ, ఇంటి నెం. 9-4-116/50, బాలారెడ్డి నగర్ కాలనీ, టోలిచౌకి, హైదరాబాద్-500008 మరియు **శ్రీ ఎస్. రవీందర్ తండ్రి మారుతీ రావ్ (హామీదారు),** ఇంటి నెం. 20-121, దయానంద్ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047.<br>**Ref No: PUNB47320024** | రంగారెడ్డి జిల్లా (ఈస్ట్), మల్కాజ్‌గిరి మరియు జిల్లా రిజిస్ట్రార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్-11 అధికార పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మౌలాలి, శ్రామిక నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 353/1 క్రింద భూమి ఏరియా 554 చ॥గ॥లు లేదా 463.14 చ॥మీ॥లలో69.25 చ॥గ॥లు లేదా 57.89 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 39, ఆవరణ నెంలు. 42-259 వద్ద "స్వాతి సాయి ప్యారడైజ్" నివాస కాంప్లెక్స్‌లో ని పార్కింగ్ ప్రాంతంలో 100 చ॥అ॥లలో కేటాయించిన కార్ పార్కింగ్ స్థలంతో పాటు 3వ అంతస్తులంతోని 1485 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన నివాస ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్, స్టెయిర్‌కేస్ & లిఫ్ట్, **కాంప్లెక్స్ సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 40 ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 38 ఇల్లు, **తూర్పు:** 40'.0" వెడల్పు రోడ్డు (ఇంటర్నల్ రోడ్డు), **పడమర:** పార్కు | ఎ) 03.04.2018<br>బి) రూ. 1,06,24,317.25 + 01.07.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.<br>సి) 18.06.2018<br>డి) భౌతిక స్వాధీనత | ఎ) రూ. 53,46,000/-<br>బి) రూ. 5,34,600/-<br>సి) రూ. 50,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | DRAT కోల్‌కత్తాలో R.A నెం. 116/2024 ఫలితాన్ని బట్టి ఉంటుంది. |
| 3 | హైదరాబాద్ సెకండ్ లాన్సర్ బ్రాంచ్ (156500)<br>**శ్రీ ఖాజా అహ్మెద్ యాకూబ్ అలి,** ఫ్లాట్ నెం. 102, పార్క్ వ్యూ రెసిడెన్సీ, ఇంటి నెం. 9-4-116/50, బాలారెడ్డి నగర్ కాలనీ, టోలిచౌకి, హైదరాబాద్-500008 మరియు **శ్రీ ఎస్. రవీందర్ తండ్రి మారుతీ రావ్ (హామీదారు),** ఇంటి నెం. 20-121, దయానంద్ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047.<br>**Ref No: PUNB47320046** | రంగారెడ్డి జిల్లా (ఈస్ట్), మల్కాజ్‌గిరి మరియు జిల్లా రిజిస్ట్రార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్-11 అధికార పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మౌలాలి, శ్రామిక నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 353/1 క్రింద 554 చ॥గ॥లు లేదా 463.14 చ॥మీ॥ల భూమి ఏరియాలో 69.25 చ॥గ॥లు లేదా 57.89 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 39, ఆవరణ నెంలు. 42-259 వద్ద "స్వాతి సాయి ప్యారడైజ్" నివాస కాంప్లెక్స్‌లోని పార్కింగ్ ప్రాంతంలో 100 చ॥అ॥లలో కేటాయించిన కార్ పార్కింగ్ స్థలంతో పాటు నాల్గవ అంతస్తులంతోని 1485 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన నివాస ఫ్లాట్ నెం. 401 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్, స్టెయిర్‌కేస్ & లిఫ్ట్, **కాంప్లెక్స్ సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 40 ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 38 ఇల్లు, **తూర్పు:** 40'.0" వెడల్పు రోడ్డు (ఇంటర్నల్ రోడ్డు), **పడమర:** పార్కు | ఎ) 03.04.2018<br>బి) రూ. 1,06,24,317.25 + 01.07.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.<br>సి) 18.06.2018<br>డి) భౌతిక స్వాధీనత | ఎ) రూ. 53,46,000/-<br>బి) రూ. 5,34,600/-<br>సి) రూ. 50,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | DRAT కోల్‌కత్తాలో R.A నెం. 116/2024 ఫలితాన్ని బట్టి ఉంటుంది. |
| 4 | పిఎన్‌బి రీజెన్సీ ప్లాజా, హైదరాబాద్<br>మెస్సర్స్ నిపుణ్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్, శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045.<br>**శ్రీ కరంకి శ్రీనివాసు,** ఫ్లాట్ నెం. 402, శ్రీ నికేతన్ అపార్ట్‌మెంట్స్, శ్యామ్ కరన్ రోడ్, అపోలో హాస్పిటల్ వెనుకవైపు, అమీపేట్, హైదరాబాద్-500016.<br>**Ref No: PUNB47320026** | **ఆస్తి యొక్క షెడ్యూల్:** హైదరాబాద్, బల్కంపేట వద్ద 107 చ॥గ॥లు లేదా 89.42 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 7-1-229 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారు, **దక్షిణం:** 15'-0" లేన్, **తూర్పు:** ఇంటి నెం. 7-1-229/2, **పడమర:** పొరుగువారి ఇల్లు.<br>**షెడ్యూల్ జి-1 - ఆస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ॥గ॥లలో 13.37 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 450 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. **ఫ్లాట్ జి-1 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. జి-2, **దక్షిణం:** 15'-0" లేన్, **తూర్పు:** ఇంటి నెం. 7-1-229/2, **పడమర:** పొరుగువారి ఇల్లు.<br>**షెడ్యూల్ జి-2 - ఆస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ॥గ॥లలో 13.37 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 450 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 యావదాస్తి. **ఫ్లాట్ జి-2 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. జి-1, **తూర్పు:** ఇంటి నెం. 7-1-229/2, **పడమర:** పొరుగువారి ఇల్లు. | ఎ) 02.02.2022<br>బి) రూ. 2,82,70,640.59 + తదుపరి వడ్డీ మరియు చార్జీలతో 01.03.2025 నుండి ఏవైన చెల్లించి ఉన్నచో మినహాయించబడును.<br>సి) 10.05.2022<br>డి) లాంఛనప్రాయ స్వాధీనత | ఎ) రూ. 31,90,000/-<br>బి) రూ. 3,19,000/-<br>సి) రూ. 25,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 5 | పిఎన్‌బి రీజెన్సీ ప్లాజా, హైదరాబాద్<br>మెస్సర్స్ నిపుణ్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్, శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045.<br>**శ్రీ కరంకి శ్రీనివాసు,** ఫ్లాట్ నెం. 402, శ్రీ నికేతన్ అపార్ట్‌మెంట్స్, శ్యామ్ కరన్ రోడ్, అపోలో హాస్పిటల్ వెనుకవైపు, అమీపేట్, హైదరాబాద్-500016.<br>**Ref No: PUNB47320027** | **ఆస్తి యొక్క షెడ్యూల్:** హైదరాబాద్, బల్కంపేట వద్ద 107 చ॥గ॥లు లేదా 89.42 చ॥మీ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ ఇంటి నెం. 7-1-229 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారు, **దక్షిణం:** 15'-0" లేన్, **తూర్పు:** ఇంటి నెం. 7-1-229/2, **పడమర:** పొరుగువారి ఇల్లు.<br>**షెడ్యూల్ - 201 - ఆస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ॥గ॥లలో 13.37 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 450 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణము గల రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. 202, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.<br>**షెడ్యూల్ - 202 - ఆస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బల్కంపేట వద్ద మున్సిపల్ నెం. 7-1-229 ఆవరణములో 107 చ॥గ॥లలో 13.37 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 450 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణము గల రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 202 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. 202, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ & ఫ్లాట్ నెం. 201, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. | ఎ) 02.02.2022<br>బి) రూ. 2,82,70,640.59 + తదుపరి వడ్డీ మరియు చార్జీలతో 01.03.2025 నుండి ఏవైన చెల్లించి ఉన్నచో మినహాయించబడును.<br>సి) 10.05.2022<br>డి) లాంఛనప్రాయ స్వాధీనత | ఎ) రూ. 31,90,000/-<br>బి) రూ. 3,19,000/-<br>సి) రూ. 25,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |
| 6 | పిఎన్‌బి రీజెన్సీ ప్లాజా, హైదరాబాద్<br>మెస్సర్స్ నిపుణ్ కన్‌స్ట్రక్షన్స్, 8-3-678/70, 1వ అంతస్తు, ప్రగతి నగర్, శ్రీ నగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, హైదరాబాద్-500045.<br>**శ్రీ కె. ఆర్. లింగమయ్య గౌడ్,** డి.నెం. 7-1-565, స్ట్రీట్ నెం. 1, పాత పోలీస్ స్టేషన్ దగ్గర, అమీర్‌పేట్, హైదరాబాద్-500016.<br>**Ref No: PUNB47320049** | **శ్రీ కె.ఆర్. లింగమయ్య గౌడ్ తండ్రి శ్రీ కె రామయ్య** కు చెంది ఉండి హైదరాబాద్, అమీర్‌పేట వద్ద సర్వే నెం. 136 & 138 లలో మొత్తం భూమి విస్తీర్ణము 144.56 చ॥గ॥లు దానికి సమానమైన 120.87 చ॥మీ॥లలో 62.52 చ॥గ॥లు లేదా 52.26 చ॥మీ॥ల విస్తీర్ణములో 104.19 చ॥గ॥లు దానికి సమానమైన 87.10 చ॥మీ॥ల ఖాళీ టెర్రస్‌లో 60% వాటాతో సహా మున్సిపల్ ఇంటి నెం. 7-1-565 (మొత్తం గ్రౌండ్ ఫ్లోర్‌తో ఉన్నది) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారు, వెంకటేశం కు చెందిన ఇంటి నెం. 7-1-569, **తూర్పు:** దేవాలయం & పొరుగువారు, మహేందర్‌కు చెందిన ఇంటి నెం. 7-1-567, **పడమర:** కె కృష్ణ స్వామి గౌడ్‌కు చెందిన ఇంటి నెం. 7-1-565లోని భాగము & పొరుగువారి ఇంటి నెం. 7-1-564. | ఎ) 02.02.2022<br>బి) రూ. 2,82,70,640.59 + తదుపరి వడ్డీ మరియు చార్జీలతో 01.03.2025 నుండి ఏవైన చెల్లించి ఉన్నచో మినహాయించబడును.<br>సి) 10.05.2022<br>డి) లాంఛనప్రాయ స్వాధీనత | ఎ) రూ. 45,90,000/-<br>బి) రూ. 4,59,000/-<br>సి) రూ. 25,000/- | 27.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |

**నియమనిబంధనలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును.
(1) సదరు ఆస్తులను **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" మరియు "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం వెబ్‌సైట్ **https://baanknet.com** ద్వారా పైన తెలిపిన విధంగా ఉ. **11.00 గం॥ల** నుంచి దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు **https://baanknet.com & www.pnbindia.in** ను రెఫర్ చేయగలరు.

తేది: 22.09.2025, ప్రదేశము: హైదరాబాద్
**SARFAESI యాక్ట్, 2002 లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన**
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

### ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో
## పార్లమెంట్ సందర్శించిన ఖమ్మం విద్యార్థులు



ఖమ్మం, సెప్టెంబర్24(నినాదం): పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు లేఖతో విజ్ఞాన యాత్రలో భాగంగా న్యూఢిల్లీలోని భారత పార్లమెంట్ భవన సముదాయం, పార్లమెంట్ మ్యూజియాన్ని ఖమ్మం నగరం లోని అభినవ్ స్కూల్ విద్యార్థులు బుధవారం సందర్శిం చారు. ఇటీవల ఈ పాఠశాల యాజమాన్యం ఎంపీకి విజ్ఞప్తి చేయడంతో.. వెంటనే స్పందించి ఢిల్లీలోని ఉన్నతాధికా రులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో అక్కడ సందర్శన ఏర్పాట్లు పర్యవేక్షించడమే గాక..స్వయంగా విద్యార్థులను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా..ఎంపీ మాట్లా డుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ అత్యున్నత చట్టసభను సందర్శించడం ద్వారా.. ప్రజాస్వా మ్య గొప్పతనం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడాలనే ఆకాంక్ష బాల్యం నుంచే మనసులో బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ విశేషాలు తెలియజేసి.. విద్యార్థులను ప్రోత్సహించిన ఎంపీ రఘురాం రెడ్డికి అభినవ్ స్కూల్ ప్రిన్సిపాల్ పారుపల్లి అరుణ, కరస్పాండెంట్ రమణ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ పట్టా పాసుబుక్ తయారీ ముఠా అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



పాలేరు, సెప్టెంబర్ 24 (నినాదం): కూసుమంచి మండల లోని జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్లెం జీవన్‌రెడ్డి వివిధ జిల్లాలకు చెందిన నలుగురు వ్యక్తులతో కలిసి పట్టా పాస్ బుక్స్ చేస్తామంటూ రైతుల దగ్గర నుంచి ఒక్క ఎకరానికి ఐదు లక్షల వరకు వసూలు చేస్తూ నకిలీ పట్టా పాస్ బుక్స్ ఇస్తున్నారు. 15కోట్ల వరకు వసూళ్లుచేసినట్లు ఆరో పణ ఉన్నాయి. 10 నకిలీ పట్టా పాస్ బుక్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు తెలిపారు. పట్టా పాస్‌బుక్ చేయిస్తామని మాయ మాటలు చెప్పి అమాయక రైతుల నుండి,లక్షల రూపాయలు వసూలు చేసిన ఓ ముఠాపై కేసునమోదు చేసిన ఘటన మండలంలో జరిగింది.ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం..ఈ క్రమంలోనే దొంగ పాస్ బుక్ తయారు చేసిన పట్టా పాసుబుక్‌లోని సర్వేనంబర్ వెతకగా భూభారతిలో చూపించకపోవడంతో అసలు విషయం బయటకు పొక్కింది. జక్కేపల్లి గ్రామానికి చెందిన రైతుకు కూడా పట్టా పాసుబుక్ చేస్తామని చెప్పి పెద్దమొత్తంలో డబ్బులు తీసుకున్నారు.ఎన్నిసార్లు అడిగినా మాట దాటవేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయడంతో స్థానికులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాలతో సదరు ముఠాను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి 10 నకిలీ పట్టా పాసు బుక్స్,రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టా పాసు బుక్స్ ముఠాను విచారించిన అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.నిందితులు కొత్త జీవన్ రెడ్డి(53), కొండూరి కార్తీక్ (36), పారిపత్తి సాయికుశాల్(28), జక్కపల్లి వరప్రసాద్ (39), నందమూరి లక్ష్మణ్ రావు(43)ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## భావాలతో సంభాషణ భళా
### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం): అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం సందర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామాబాద్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవసరం, అలాంటి భాషను వినలేని, మాట్లాడలేని బధిరులకు సహజాన్ని అర్థవంతమైన రీతిలో అందించేందుకు ఆవిర్భవించిందే సంకేత భాష విధానం అన్నారు. బాడీ లాంగ్వేజ్, శరీర కదలికలు, కనుబొమ్మలను కదపడం, ముఖ కవళికల ద్వారా ఎదుటి వ్యక్తితో సంభాషణ చేసే నైపుణ్యాన్ని సంకేత భాష అందిస్తుందని చెవిటి లేదా చెవి సంబంధ సమస్యలు ఉన్న మనసులోని భావాలను వ్యక్తపరచడంలో గొప్ప విషయమన్నారు. 2018 సెప్టెంబర్ 23వ తేదీనుండి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించిన సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని ఈ సంవత్సరం 2025 అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం యొక్క థీమ్ "సంజ్ఞా భాష హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు". అన్నారు. సంజ్ఞా భాషను ఉపయోగించే వారి హక్కును గుర్తించడం, మద్దతు ఇవ్వడం బధిరుల హక్కులను పూర్తిగా సాధించడానికి ఈథీమ్ నొక్కి చెబుతుందన్నారు. బధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరగా స్థలం, నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో [illegible], బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,భూపతి ,తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడి హెల్పర్స్ అధ్యక్షురాలుగా సుధారాణి



ఖమ్మం,సెప్టెంబర్24(నినాదం): అంగన్ వాడీ, హెల్పర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షురాలుగా కందుకూరు సుధారాణి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక [illegible] భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రాథ మిక విద్యాసంస్థల్లో విలీనం చేయుటకు ప్రభుత్వం కుట్ల చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాడి మీ సమస్యలను ప్రశ్నించుకోవాలని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని 47 సభ్యులతో ఎన్నుకున్నారు. దీనిలో అధ్యక్షురాలుగా కందుకూరు సుధారాధా, ప్రధాన కార్యదర్శి రమ్యలను ఎన్నుకున్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం





### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### వెంకటాయపాలెంలో శీతల గోదాముల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్24:(నినాదం): రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9వేల700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నులసామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తిచేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతిచౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకుయూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 విడతలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని,కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు.
పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూగిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు. రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములునిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాములు నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడమే మన లక్ష్యం

-ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం... - జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి




ఖమ్మం, సెప్టెంబర్ 24(నినాదం): ప్రజలను ఆరోగ్యవంతంగా చేయడమే మన లక్ష్యంగా సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. బుధవారం నగరంలోని పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. యు.పి.హెచ్.సీ. ముస్తఫానగర్ పరిధి లోని తప్పలగూడెం బస్తీ దవఖానను ఆకస్మికంగా సంధర్శించి వైద్య సేవల కోసం బస్తీ దవఖానకు వచ్చిన పేషంట్లతో మాటాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓ.పీ. రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ , ఇతర రిజిస్టర్లను, ఆరోగ్య కేంద్రం సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. డ్యూటి సమయంలో పేషంట్లతోని మంచిగా ప్రవర్తించాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించి పేషంట్లతో నేరుగా మాట్లాడి వారికి సేవలు అందించాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని, సీజనల్ వ్యాధుల పట్ల ముఖ్యంగా డెంగీ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓల్డ్ మునిసిపాలిటి ఆమ్ (ఏ.ఏ.ఎం.) సెంటర్‌ను సందర్శిచారు. అక్కడ చేస్తున్న కార్యకలాపాలను సమీక్షించారు. సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందిస్తున్న సేవలను గమనించారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, మన సేవల్నినమ్ముకొని వస్తున్న పేషంట్లను జాగ్రత్తగా రిసీవ్ చేసుకొని చిరునవ్వుతో పలకరించాలని, సీనియర్ సిటిజెన్లకు, గర్భిణీ స్త్రీలకు సరైన వసతులు కల్పించాలని కోరారు. ఖమ్మంప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి హెపటైటిస్-బి టీకాకార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు, ఆఫీస్ సిబ్బందికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రొవైడర్లకు హెపటైటిస్ - బి ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా టీకాలు వేయడం జరిగినది. హెపటైటిస్-బి అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి. రక్తం మరియు శరీర ద్రవాలతో ప్రత్యేక్ష సంబంధం కారణంగా హెల్త్ కేర్ వర్కర్స్ ఈ వ్యాధికి ఎక్కువగా ప్రమాదానికి లోనవుతారని తెలిపారు.ఈవ్యాధి నుండి రక్షణ పొందడానికి టీకా అత్యంత సురక్షితమైన, ప్రభావవంతమైన మార్గమని తెలియజేశారు. కాలేజీ సిబ్బందికి స్వయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి హెపటైటిస్-బి టీకాలను వేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌టి. శంకర్, అద నపు డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ప్రజలకు నాన్యమైన వైద్యసేవలు ఆలస్యం లేకుండా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. ప్రజలను ఆరోగ్యవంతులు చేయడమే మాలక్ష్యం. ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి.కళావతి బాయి తెలిపారు.

### 19లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఆర్థికసాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి
జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జ్యోతి



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం): నవంబర్ 19లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు యుఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యు.కె., సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈఅవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్‌లో 60శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షికఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, టోఫెల్, ఐఈఎల్టిఎస్.,జి.ఆర్.ఈ.,జి మ్యాట్, పిటిఈ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని,వయస్సు 35 సంవత్సరాలకు మించరాదని తెలిపారుఆసక్తి గల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in ద్వారా నవంబర్ 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### అనుమతి లేని కమర్షియల్ షట్టర్లు నిర్మిస్తున్న వారిపై చర్చలు తీసుకోవాలి
మున్సిపల్ కమిషనర్ కు వినతి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం): ఆర్మూర్ లో గృహ అనుమతి తీసుకుని కమర్షియల్ షట్టర్లు నిర్మిస్తున్న వారిపై చర్చలు తీసుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌కు పూజ నరేందర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలోని 35వ వార్డులో కళ్యాణ్ కర్ అశోక్ అనే వ్యక్తి ఇంటి కోసం నివసించుటకు మున్సిపల్ పర్మిషన్ తీసుకోని అ ఇంటిని అనుకోని సుమార్ 8మడిగెలను కమర్షియల్ మడగెలుగా నిర్మిస్తున్నారని అన్నారు. వాటిని తనిఖీ చేసి ఇంటి యజమాని పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు




కల్వకుర్తి, సెప్టెంబర్ 24 (నినాదం) : కల్వకుర్తి పట్టణం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం మూడోవరోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్న పూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పిం చాడం, చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరం లో 50 మంది రక్త దానం చేశారు. అలాగే జేఎస్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు.
ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికార్లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ జూలురి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

## పెట్టుబడుల పేరిట మోసం... ఇద్దరి అరెస్టు

### పరారీలో పలువురు



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం): నిజామాబాద్ సిసిఎస్ పోలీసులు మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరిట జరుగుతున్న మోసాలకు చెక్ పెట్టారు. నిజామాబాద్ ను కేంద్రంగా చేసుకుని ముంబాయి, పుణే, ఢిల్లీ, గుజరాత్, హైదరాబాద్ లాంటి నగరాలకు చెందిన వ్యక్తులు తక్కువ సొమ్ముతో పెట్టుబడుల పేరిట మోసం చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి తెలిపారు. బుధవారం సిసిఎస్ కార్యాలయంలో విలేఖరులతో ఎసిపీ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం కు చెందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు నిజామాబాద్ నగరంలోని హమ్మీ కాలనీకి చెందిన మోయిజ్ ఖాన్, సయ్యద్ హైమద్ హసన్, మౌల్వి వాజీద్ హుస్సేన్ ల మాటలు నమ్మి క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడి పెట్టాలని అతని వద్ద లక్షల రూపాయలు వసూలు చేశారు. ముందు కరెన్సీ మార్పిడి, కన్ స్ట్రక్షన్ కంపెనీలలో పెట్టుబడులు అని బాండ్ లు రాసివ్వడంతో దాదాపు 120 మంది నుంచి సుమారు రూ.8 కోట్ల వరకు వసూలు చేశారు. బాండ్ లు రాసీ ఇవ్వడంతో తొ పాటు తెలిసిన వారు గొలుసుకట్టు లాగా ఏర్పడి సంస్థను ఏర్పాటు చేయడంతో వారు నమ్మి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇదిగో వస్తున్నాయి అదిగో ఇస్తున్నాం అంటు దాటవేయడం తో మోసపోయిన బాధితులు పోలిసులకు పిర్యాదు చేయడంతో మల్టీ లెవల్ పేరిట జరుగుతున్న మోసాలు గుట్టు రట్టైంది. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లమని యాప్ డెవలప్ చేస్తున్నామని నమ్మించి మోసాలకు పాల్పడటమే కాకుండా, ఆర్థిక మోసాలకు పాల్పడిన నేరస్తులకు సంబంధించిన రూపాయలను డాలర్ ల రూపంలో మార్చినట్టు కూడా గుర్తించారు. నిజామాబాద్ నగరంలోని హమ్మీ కాలనీకి చెందిన మోయిజ్ ఖాన్, సయ్యద్ హైమద్ హసన్ ను అరెస్ట్ చేసినట్లు మిగిలిన వారు పరారీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు. వారిని త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ కేంద్రంగా ఇతర రాష్ట్రాల్లో విస్తరించిన నెట్ వర్క్ ను చేదించిన నిజామాబాద్ సిసిఎస్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినంధించారు. ఈ విలేఖరుల సమావేశంలో సీసీఎస్ సీఐ సురేష్, సీఐ రవిందర్ లతో పాటు సిబ్బంది ఉన్నారు. మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, షెల్ కంపెనీలలో పెట్టుబడుల పేరిట మోసపోయిన బాధితులు నేరుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని సిసిఎస్ ఎసీపీ నాగేంద్ర చారి తెలిపారు.

# అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన గుడ్లు!
## ఇదేంటని ప్రశ్నించిన పిల్లల తల్లిదండ్రులు

**పాలేరు, సెప్టెంబర్ 24 ( నినాదం) :**
**చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడి గుడ్లు దర్శనమిస్తున్నాయి.శిశు, ప్రసూతి మరణాలు తగ్గిం చడంలో బలవర్ధకమైన పోషకాహారం అందజేయడం అత్యంత ముఖ్య మైనది. అందులో భాగంగానే ప్రభుత్వం బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తూ వస్తోంది.అయితే ఏ లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వా డీలను ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాల్లో నాణ్యత లోపం ఉన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 35,800 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటి ద్వారా నిత్యం చిన్నారులు,బాలింతలు గర్భిణులకు పాలు,గుడ్లు అన్నం, పప్పులు వంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు.**

ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో ఒక అంగన్వాడి కేంద్రంలో గుడ్లను చిన్నారులకు అందజేయగా అవి కుళ్లిపోయి ఉండడంతో వారు షాక్ అయ్యారు. ఇలాంటివి పిల్లలు గర్భిణులు తింటే వారి ఆరోగ్యం ఏమవుతుందోనని వారు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సీడీపీఓలను వివరణ కోరగా విచారణ చేపడతామని తెలిపారు. గతంలో కూడా ఇదే మండలంలో ఓ కిరణంషాపులో అంగన్వాడి కేంద్రం నుంచి అందించే గుడ్లు దర్శనీమవ్వడం అటు వెనువెంటనే సమసిపోవడం జరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లో ఏటా దాదాపుగా 36 కోట్లకుపైగా కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి.

**గుడ్ల నాణ్యతపై తల్లిదండ్రులు ఫిర్యాదులు..**

గత కొన్ని నెలలుగా అంగన్వాడి కేంద్రాల నుంచి తల్లులకు, గర్భిణీ, పిల్లలకు ఇస్తున్న కోడిగుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తోందనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల కోడిగుడ్లు పంపిణీ చేసిన వెంటనే పిల్లలు వాటిని తినడానికి నిరాకరించడం,లేదా తిన్నవారికి వాంతులు విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్లు సరఫరా చేయబడిన కోడిగుడ్లలో సుమారు 15 నుంచి 20శాతం కోడిగుడ్లు పాడైపోయి లేదా కుళ్లిపోయి ఉన్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు. వాస్తవానికి ఒక్కోటి 45గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాలి.ఒక ట్రేలో30కోడిగుడ్లు ఉంటే 1350 గ్రాముల నుండి కిలోన్నర బరువు ఉండాలి,కానీ సగటున ఒక్కో గుడ్డు 40 గ్రాములు ఉండగా ట్రే బరువు 1200 గ్రాములు దాటడం లేదని తెలుస్తోంది.




**అధికారుల అలసత్వం**

అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులైన



డీడబ్ల్యూఓలు, సీడీపీవోల పర్యవేక్షణ లోపం కూడా ఈ సమస్యకు ప్రధాన కార ణంగా చెప్పవచ్చు. కాం ట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పం దాలను సరిగా అమలు చేయక పోవడం, నాణ్యత తనిఖీలను పటిష్టం చేయకపోవడం వం టివి ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం గుడ్లు సరఫరా చేయడం అటు ఇదే అదనుగా అంగన్వాడిలు వాటిని అమ్ము కోవడం జరుగుతుంది.తద్వారా అంగన్వాడీలు, అధికారులు, ఆర్థికప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.దీనికి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులే సూత్రధారులని తెలుస్తోంది. ఇకనైనా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కార్బన్ సెర్చ్.. భారీగా వాహనాలు స్వాధీనం






మణుగూరు,సెప్టెంబర్ 24 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బుధవారం తెల్లవారుజామున మణుగూరు డిఎస్పి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు మూకుమ్మడిగా ఆకస్మికంగా మణుగూరు చేపల మార్కెట్ ఏరియాలో కార్బన్స్ చర్చి నిర్వహించారు. తెలవారుజామునే పోలీసులు ఇళ్లను తనిఖీ చేసేందుకు పోలీసులు ఆకస్మికంగా రావడానికి చూసి ఒక్కసారిగా ప్రజలు బిత్తర పోయారు. ఏం జరిగిందో తెలుసుకునే లోపే పోలీసులు చాపల మార్కెట్ ని చుట్టుముట్టేశారు. కార్బన్ చర్చి సందర్భంగా అనుమతులు లేని43 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, బెల్ట్ షాపుల్లో మద్యం గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అన్ని ఇళ్లను చుట్టుముట్టి అనుమానిత వ్యక్తులను అదుపులో తీసుకున్నారు. ఈ మార్కెట్ ప్రాంతంలోకి అనుమానస్పద వ్యక్తులు వివరాలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు మాదకద్రవ్యాలు లాంటి వినియోగం చాలా ప్రమాదకరమని ఇటువంటి వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు రవాణా శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేని వాహనాలను నడుపుతూ ఉండటం చట్ట వ్యతిరేకమని ఆయన అన్నారు. దీని తోపాటు ప్రజల్లో చట్టాలు నేర ప్రవృత్తిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఆశ్రమిస్తూ గంజాయి గుట్కా పేకాట మాదకద్రవ్యాలు రవాణా తదితర విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అని పిలుపునిచ్చారు. అలాగే మార్కెట్ ప్రాంతంలో గుట్కాలు బెల్ట్ షాపులు విపరీతంగా ఉన్నాయని వీటి మూలంగా యువత మత్తులో మునిగి అత్యంత భయంకరమైన నేరాలకు పాల్పడుతున్నట్లు డిఎస్పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులు పట్ల చట్టపరిధిలో కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడూళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై సురేష్ మణుగూరు సిఐ నాగబాబు, ఎస్సై రంజిత్ అశ్వాపురం అశోక్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

**ఘనంగా స్వాగతం పలికిన**
**గవర్నర్, చంద్రబాబు తదితరులు**
**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**
**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**
**ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు**





**విజయవాడ,సెప్టెంబర్24(నినాదం):** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బొర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ– సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను.

తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు

**మూడు రాజధానుల**
**పేరిట ముక్కలు**
**వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా**
**త్వరగా..వేగంగా**
**పునర్నిర్మాణ పనులు**
**అసెంబ్లీలో వెల్లడించిన**
**మంత్రి నారాయణ**



**అమరావతి,సెప్టెంబర్ 24(నినాదం):** అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు– ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్–2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు– మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ– నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ–డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# హిందూపురంలో చేనేతలకు భరోసా

**ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ**
**స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు**
**ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత**



**అమరావతి, సెప్టెంబర్ 24(నినాదం):** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు–పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు–పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు–, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు– చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు–, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు–కుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు– వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు– ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు– రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు– సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు–న్నట్లు– వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు– సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు– ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు– మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

# ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

**ప్రభుత్వానికి ఉండే బాధ్యత**
**ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది**
**పిపిపి విధానంపై గట్టిగా**
**వ్యతిరేకించిన విపక్షనేత బొత్స**
**ప్రభుత్వ తీరును నిరసిస్తూ**
**మండలి నుంచి వాకౌట్**



**అమరావతి, సెప్టెంబర్24(నినాదం):** ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగు తుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ– ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ– మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు–తాకట్టు– పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు– ప్రకటించి వెళ్లిపోయారు..

# బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు

**పులివెందులలో వైఎస్ విగ్రహాల**
**ఏర్పాటుపై అభ్యంతరం**
**అధికార టిడిపి సభ్యుల ప్రస్తావన**

**అమరావతి, సెప్టెంబర్24(నినాదం):** బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్ర హాల కూడళ్లు అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వి నియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. అయితే టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు– విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు–చేసినట్లు– చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు– తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటు–లో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు–, కట్టడాల నిర్మాణానికి ఎటు–వంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విద్యుదీకరణ, ట్రాఫిక్, టోల్ మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ–, సుందరీకరణకు సంబంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం అనధికారికంగా ఏర్పాటు– చేసిన విగ్రహాలను తొలగింపును కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు– నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు– నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటు–వంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు– చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.


**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**(అనుబంధం-IV-A) (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎదురుగా. ఎస్‌బిఐ బ్యాంక్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ.15,90,731/- రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ స్వామి మణికంఠ గంధం, 2. శ్రీ శివాజీ గంధం, తండ్రి సత్యనారాయణ, నివాసం: డి.నం:8-178-1డి, హనుమాన్ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణ జిల్లా, ఆం.ప్ర.-521108. | 08.01.2024<br>రూ.16,03,990/-<br>బిడ్ పెంపుదల మొత్తం<br>రూ.10,000/- | 07-07-2025<br>మొత్తం బకాయి 15-09-2025 తేదీ నాటికి రూ.15,90,731 | రూ.20,27,520/-<br>బయానా (ఇఎండి) రూ. 2,02,752. | 30-09-2025 1100 గంటలు -1400 గంటలు<br>బయానా చివరి తేదీ 09-10-2025 సా.5 గం.ల వరకు.<br>ఇ-వేలం తేదీ/సమయం 10-10-2025 1100 గం.లు -1300 గం.లు. |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఎస్ఆర్ఓ. గుణదల పరిధిలోని కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్ఎస్ నెం 93/2లోని డోర్ నెం. 12-217/ఎఫ్ఎఫ్-2, అసెస్‌మెంట్ నెం. 6241 గల భూమి 193.6 చ.గ.ల మొత్తం విస్తీర్ణము గల భూమిలో 27.65 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు "ఫణీంద్ర రెసిడెన్సీ"గా పిలువబడే భవనములోని మొదటి అంతస్తులో 850 చ.అ.ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నెం.2 యావదాస్తి. **సరిహద్దులు: సైట్ సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** ఆస్తి జి.రాఘవ రెడ్డి మరియు ఇతరులకు చెందినది, **ఉత్తరం:** టి.తాయారుకు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఆస్తి కె.పద్మావతికి చెందినది. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** కె.పద్మావతికి చెందిన ఆస్తి, **పశ్చిమం:** ఫ్లాట్ నం.01, **ఉత్తరం:** టి.తాయారుకు చెందిన ఆస్తి. | | | | |

**చెల్లింపు విధానం:-** అన్ని చెల్లింపులను విజయవాడ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC., సి) ఖాతా నెం:- HHFLTDAPVWDBENZA477, డి) IFSC కోడ్:- HDFC0004989.

**ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:** 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం- 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26) మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ వినోద్ చౌహాన్, మొబైల్ 9813887931. ఇమెయిల్: delhi@c1india.com 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనదానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. 8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 09-10-2025న లేదా ఆలోగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. 9. బిడ్ ఫారమ్‌ను (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)తో పాటుగా బిడ్ ఫారమ్‌లో పొందాలనుకునే బిడ్డర్లు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి, ప్రాంతీయ కార్యాలయ: డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, తిలక్ నగర్, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 520008కి 09-10-2025న సా.05:00 గం.ల వరకు సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీల్డ్ కవర్‌పై పైన పేర్కొన్న విధంగా "Bid for participating in E-Auction Sale- in the Loan Account No. AP/VWD/BENZ/A000000477 & AP/VWD/VJDA/A000000209 (as mentioned above) for property of "Mr. SWAMY MANIKANTA GANDHAM" అని వ్రాయవలెను. 10. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయ: డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, తిలక్ నగర్, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 520008 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 15. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌కి చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 18. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్దమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుసంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 23. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ ఎం. రామకృష్ణ మూర్తి, మొబైల్ నం. 9515154512. 25. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ, తేదీ: 20-సెప్టెంబర్-25 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.



**ICICI Home Finance** కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059,
**బ్రాంచ్ ఆఫీస్:** డోర్ నెం. 23-8-156/ఎ, 1వ అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502. **బ్రాంచ్ ఆఫీస్:** సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డి.నెం. 5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002. **బ్రాంచ్ ఆఫీస్:** 1వ అంతస్తు, యూనిట్ నెం. 5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి.నెం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6, ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004. **బ్రాంచ్ ఆఫీస్:** 54-20-1బి, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నెం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6) నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన మరియు ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో అది అలానే" మరియు అక్కడ ఏదైతే ఉందో అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధవారసుల పేరు, రుణ ఖాతా నెం. | తెలిపిన తాకట్టు రుణభారాలు ఏవైన ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేదీ & సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (H) | | (I) |
| 1 | కేతినేని రాము (రుణగ్రహీత), కేతినేని వనజ (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. LHTRU00001327984 | ఫ్లాట్ నెం. 301, 3వ అంతస్తు, కెకెఆర్ ఆదిత్య టవర్స్, బి బ్లాక్, శివ జ్యోతి నగర్, తిరుపతి. | (22 సెప్టెంబర్ 2025 నాటికి) రూ. 31,53,021.00 | రూ. 45,99,990/-<br>రూ. 4,59,999/- | 03 అక్టోబర్ 2025 11 AM - 3 PM | 10 అక్టోబర్ 2025 2 PM - 3 PM | 9 అక్టోబర్ 2025 | లాంఛనప్రాయ స్వాధీనత |
| 2 | బత్తిని శివాజీ (రుణగ్రహీత), బత్తిని భాగ్య లక్ష్మి (సహ-రుణగ్రహీత 1), బత్తిని గాయత్రి (సహ-రుణగ్రహీత 2), రుణ ఖాతా నెం. LHGTR00001400795 & LHGTR00001421526 | డోర్ నెం. 8-13-71/సి, డి.నెం. 417/ఎ1, 11వ లైన్, నెహ్రూ నగర్, పీవర్స్ కాలనీ, న్యూ గుంటూరు దగ్గర, రైల్వే స్టేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. | (22 సెప్టెంబర్ 2025 నాటికి) రూ. 29,85,515.82 | రూ. 73,46,700/-<br>రూ. 7,34,670/- | 03 అక్టోబర్ 2025 11 AM - 3 PM | 10 అక్టోబర్ 2025 2 PM - 3 PM | 9 అక్టోబర్ 2025 | లాంఛనప్రాయ స్వాధీనత |
| 3 | చిట్టూరి శ్రీనివాస రావ్ (రుణగ్రహీత), చిట్టూరి వెంకటరవణమ్మ (సహ-రుణగ్రహీత), రుణ ఖాతా నెం. LHVPM00001601110 & LHVPM00001601113 | నివాస ఫ్లాట్ నెం. ఎస్-1, రెండవ అంతస్తు, సచిన్ సుభాన్ ప్యారడైజ్, ఫ్లాట్ నెం. 71, 72 & 73, శాంతినగర్ లేఅవుట్, వుడా ఎల్.పి. నెం. 35/4, 5, 9పి మరియు 14, కుర్మన్నపాలెం గ్రా॥, గాజువాక ఎస్ఆర్ఓ, జివిఎంసి పరిధి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-530026. | (22 సెప్టెంబర్ 2025 నాటికి) రూ. 39,71,218.22 | రూ. 35,89,920/-<br>రూ. 3,58,992/- | 03 అక్టోబర్ 2025 11 AM - 3 PM | 10 అక్టోబర్ 2025 2 PM - 3 PM | 9 అక్టోబర్ 2025 | భౌతిక స్వాధీనత |
| 4 | చలగల ధానమ్మ (రుణగ్రహీత), చలగల సీనయ్య (సహ-రుణగ్రహీత), రుణ ఖాతా నెం. LHNEL00001343911 & LHNEL00001345870 | ఎస్.నెం. 1230/3, 1231/3 మరియు 1232/2, డి.నెం. 16-3/1520 మరియు 1285 దగ్గర, ఆకుతోట, హరిజనవాడ, హరినాథ్ పురం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు-524003. | (22 సెప్టెంబర్ 2025 నాటికి) రూ. 14,20,704.00 | రూ. 21,59,460/-<br>రూ. 2,15,946/- | 03 అక్టోబర్ 2025 11 AM - 3 PM | 10 అక్టోబర్ 2025 2 PM - 3 PM | 9 అక్టోబర్ 2025 | లాంఛనప్రాయ స్వాధీనత |
| 5 | మద్దల అశ్విని కుమార్ (రుణగ్రహీత), మద్దల అశ్విని (సహ-రుణగ్రహీత), రుణ ఖాతా నెం. LHVJW00001396020 | ఆంధ్ర ప్రదేశ్-521311, మచిలీపట్నం, మచిలీపట్నం, అంబేద్కర్ నగర్, బలరాం పేట వద్ద వార్డు నెం. 9 డి.నెం. 9/3135 దగ్గర, డి.నెం. 9/340. | (22 సెప్టెంబర్ 2025 నాటికి) రూ. 7,87,573.00 | రూ. 19,18,080/-<br>రూ. 1,91,808/- | 03 అక్టోబర్ 2025 11 AM - 3 PM | 10 అక్టోబర్ 2025 2 PM - 3 PM | 9 అక్టోబర్ 2025 | లాంఛనప్రాయ స్వాధీనత |

సదరు వేలమును మా వేలం ఏజెన్సీ వాల్యు ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) ద్వారా ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. తనఖాదారులు పైన తెలిపిన ప్రకారం **తేది: 9 అక్టోబర్, 2025 సా. 5.00 గం॥లలోగా** మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీతో చెల్లించుటకు ఇదే తుది అవకాశమును ఈ నోటీసు ద్వారా తెలియజేస్తూ, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తిని షెడ్యూల్ ప్రకారం అమ్మబడును.
ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్ము (ఇఎండి) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో (కాలం-ఇరెఫర్ చేయండి) **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** ఈ ఆర్టికల్ పైనతెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో **తేది: 09 అక్టోబర్, 2025 సా. 4.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను. అంతేగాక ఔత్సాహిక బిడ్డర్లు రిజిస్ట్రేషన్ ఫారం & బిడ్ నియమ నిబంధనల ఫారంల పై సంతకం చేసి **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** పేరున ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో **తేది: 9 అక్టోబర్,2025 సా. 5.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను. ధరావత్తు సొమ్మును ఏదేని జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసి "ICICI Home Finance Company Ltd"-Auction" పేరుతో ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామా వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా తీసి దాఖలు చేయవలెను.
తదుపరి టెండర్లు దాఖలు లేదా అమ్మకము యొక్క నియమ నిబంధనలు, తనిఖీకి సంబంధించి ఏవైన స్పష్టతల కొరకు **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారి **9920807300కు** సంప్రదించవలెను.
ఎటువంటి తదుపరి కారణములు తెలియజేయకుండా ఏదైన లేదా అన్ని బిడ్లను నిరాకరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలవు. అమ్మకము యొక్క వివరణాత్మక నియమ నిబంధన కొరకు https://www.icicihfc.comను సందర్శించండి.
**తేది: 25.09.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ** అధీకృత అధికారి, ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
**CIN: U65922MH1999PLC120106**


# ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

**స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు**
**విచారణ అక్టోబర్ 4కు వాయిదా**

**అమరావతి, సెప్టెంబర్ 24(నినాదం):** తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ–షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్ట్‌ను జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

# రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం

**మండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**అమరావతి, సెప్టెంబర్ 24(నినాదం):** పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు– తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు– చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు– వివరించారు. –కై–కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఉమ్మడి రాష్ట్ర హక్కులతో అన్యాయం..!

రాష్ట్రంలో యూజి గ్రాడ్యుయేషన్ కింద ఎంబీబీఎస్ పూర్తి చేశారు.ఆ విధంగా 2014 నవంబర్ 1నుండి 2024 నవంబర్ 1వరకు 5000 మంది విద్యార్థులు అటు తెలంగాణా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు.కానీ ఇటీవల సుప్రీంకోర్టు పిజి కోర్సుల అర్హత విషయమై,స్థానికతపై ఇచ్చిన తీర్పు నాటి యూజి విద్యార్థులకు శాపంగా మారింది.నాలుగేళ్లు ఎంబీబీఎస్ కోర్సు ఎక్కడ పూర్తి చేస్తే అక్కడే స్థానికత వర్తిస్తుందని కోర్టు తీర్పు ఇవ్వగా తెలంగాణా విద్యార్థులు గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంబీబీఎస్ పూర్తి చేయగా స్థానికత నిర్ధారణ కోసం కులం,ఆదాయ ధ్రువీకరణ తెలంగాణా నుండి సమర్పిస్తే స్థానికేతరులు అంటూ పిజి సీట్ల కేటాయింపులో అన్యాయం చేస్తున్నారని తెలంగాణా వైద్య విద్యారులు ఆరోపిస్తున్నారు. ఇటు తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యాశాఖ ఆంధ్రలో ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసిన వారిని సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా తెలంగాణా రాష్ట్రంలో స్థానికేతరులుగా పేర్కొంటుంది.దీంతో అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలో పీజీ సీట్లు కేటాయించకుండా నష్టానికి గురిచేస్తున్నారని ఆంధ్రాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయమై ఇప్పటికే అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్యవిద్య అధికారులకు కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని తెలంగాణా వైద్యవిద్య విద్యార్థులకు తెలంగాణా రాష్ట్రంలో స్థానిక విద్యార్థులుగా గుర్తించి పిజి కోర్సు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేని పక్షంలో ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసిన నిరుపయోగంగా మారుతుందని వాపోయారు.ఈనెల 19నుండి 25వరకు పిజి కోర్సు కోసం ఆన్లైన్ లో ఆప్షన్ ఇచ్చే అవకాశం ఇచ్చారని ఈమేరకు తక్షణం సిఎం జోక్యం చేసుకొని న్యాయం చేయాలని వేలాది మంది వైద్య విద్యార్థులు కోరుతున్నారు.

**తెలంగాణ విద్యార్థులుగా పరిగణించాలి:**

ఉమ్మడి హక్కులు కలిగి ఆంధ్రప్రదేశ్ లో ఎంబీబీఎస్ సీట్ల కేటాయించబడి కోర్సు పూర్తి చేసిన తెలంగాణా విద్యార్థులకు తెలంగాణాలో స్థానిక విద్యార్థులుగా గుర్తించి పిజి సీట్లు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోనీ న్యాయం చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.లేని పక్షంలో ఏ రాష్ట్రంలో స్థానికత నిర్ధారణ కాకుండా పిజి సీట్లు కేటాయింపులో అన్యాయం జరుగుతుందని చెప్పారు.

# అడవి బిడ్డలకు తప్పని డోలీ కష్టాలు

**మణుగూరు, సెప్టెంబర్ 24 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పినపాక మండలంలో ఆదివాసి గిరిజనులకు డోలి కష్టాలు తప్పడం లేదు. కనీసం సౌకర్యం లేక గర్భిణీలు అవస్థలు తీరడం లేదు. ఆదివాసి గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం డోలి ద్వారా పట్టణ ప్రాంతాలకు తరలించడం పరిపాటిగా మారిపోయింది. బుధవారం ఉదయం పినపాకమండలం సుందరయ్య నగర్ ఆదివాసి గ్రామానికి చెందిన జ్యోతి అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో రహదారి సౌకర్యాలు లేక గిరిజనులు డోలు ద్వారా జానంపేట వరకు తరలించి అక్కడి నుంచి పినపాక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ గ్రామానికి కనీసం ద్విచక్ర వాహనం వెళ్లే రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్సు వెళ్లే మార్గం లేకుండా పోతోంది. దీంతో ఆదివాసులకు ఏ కష్టం వచ్చినా ఆపదొచ్చినా డోలి కష్టాలు తప్పడం లేదు. ఆదివాసి గ్రామాలకు కనీసం రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు కూడా నేటికీ ఉన్నాయంటే సర్వసభ్య సమాజానికి ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆదివాసి గ్రామాల్లో మలేరియా డెంగు విష జ్వరాలు సోకితే మణుగూరు ప్రాంతానికి తరలించాలన్న నానా అవస్థలు పడుతూ ఉంటారు. కనీసం ఆదివాసి గ్రామాల్లో తాగేందుకు మంచినీ సౌకర్యం కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివాసి గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక వందల కోట్లు హెచ్చించిన ఆ గ్రామాలకు ఖర్చు పెట్టేందుకు ప్రజాప్రతినిధులు గానీ అధికారులు గానీ చర్యలు చేపట్టకపోవడం చాలా శోచనీయమని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిన ఐజిడిఏ ద్వారా ఇస్తున్న నిధులను కూడా ఈ ఆదివాసి గ్రామాల్లో సద్వినియోగం పరచకపోవడం అనేక విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఆదివాసి గిరిజన గ్రామాలు అభివృద్ధి పరచడంలో పాలకులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదివాసి గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

# పహల్గామ్ ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి అరెస్ట్

నిందితుడిని కుల్గాం జిల్లాకు చెందిన 26 ఏళ్ల మహ్మద్ యూసుఫ్ కటారియాగా గుర్తించారు. అతను సీజనల్ టీచర్‌గా పనిచేస్తున్నాడని అధికారిక వర్గాలు తెలిపాయి. కటారియా సహచరులను గుర్తించేందుకు, విస్తృత ఎల్ఇటి నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేసేందుకు తదుపరి దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేప్ా నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేప్ా జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేప్ాలో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లేప్ా నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లురువ్వడం, సీఆర్‌పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్‌చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు.

# మున్నేరుకు మహర్దశ



**మొదటిపేజీ తరువాయి**

కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ nit నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూసేకరణ పక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# మార్పు కోసమే నిరంతరం కష్టపడుతున్నం

**మొదటిపేజీ తరువాయి**

ఎస్సి వర్గీకరణ చేసిన మొట్ట మొదటి ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌ల ఆలోచన ఆచరణలో పెట్టేందుకు న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనేక మంది కార్యకర్తలు నాయకులు ఏ పదవి ఆశించకుండా ఇంకా తనతోనే ప్రయాణం చేద్దామని గుర్తించిన వారు చాలామంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు సంబంధించిన అధ్యక్షులని ఏదో విధంగా కూడా పార్టీ కోసం పనిచేసిన వారికి ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సేవలు అందిస్తూ పార్టీని నిలబెట్టారని తెలిపారు. ప్రభుత్వంపై మూడు వేల కోట్ల భారం పడుతున్నా సంపన్నులు తినే సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు బస్సులో ఉచిత ప్రయాణం చేసే హక్కు కల్పించామని, దానిపై అసత్య ప్రచారం చేశారని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, రైతు రుణమాఫీ, సన్న బియ్యానికి బోనస్ నిస్తున్నామని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మొద్దని సూచించారు. సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని, ప్రతి హామీని అమలు చేసి మూడేళ్లలో రానున్న ఎన్నికలకు వెళ్తామన్నారు. అంబేడ్కర్, ఎస్టీ కమ్యూనిటి హాలు, డా బిఆర్ అంబేడ్కర్, పూలే కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూపాలపల్లి పట్టణ సుందరీకరణకు ప్రణాళికా బద్ధం గా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోరాటాల్లో ముందుకు నడిచిన వ్యక్తి దండు రమేష్ అని కొనియాడారు. ఇంతకు పదింతలు ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

ప్రభుత్వం 21 నెలల కాలంలో రోజుకు 18 గంటలు పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధి పథంలో నిలపడానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. 21 వేల కోట్లతో 26 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేశామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న అప్పులకు వడ్డీలు కడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, రైతు భరోసా, సన్న బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు విజయ వంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. దళితుల కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం అప్పుల పాలు చేశారని, గత ప్రభుత్వ హయాంలో అన్ని పథకాలలో అవినీతి జరిగిందని తెలిపారు. దళిత బిడ్డకు ప్రధాని పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు ప్రతి నాయకుడు కష్టపడాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ విస్తరణకు నిధులు ఇప్పించాలని, 5 కోట్లతో అంబేడ్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. గిరిజనుల కోసం 50 లక్షల తో భవనానికి నిధులు, మంజూరు చేయించాలని కోరారు. 500 కోట్లతో త్వరలో బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 670 కోట్లతో భూపాలపల్లి నుండి గూడెపుపాడు వరకు 4 వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ, సహకార సంఘాల చైర్మన్లు నాయకులు పాల్గొన్నారు.

# గ్లోబల్ హెల్త్‌కేర్ హబ్‌గా హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి**

ఇది హైదరాబాద్‌కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం' అని పేర్కొన్నారు. '4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయి' అని చెప్పారు. 'హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోంది. ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోంది. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుంది' అని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్స్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## మనం ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు

యువతలో అపారమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని, వారిని మనం ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా తూంకుంటలోని అలంకృత రిసార్ట్‌లో 'డేర్ టూ డ్రీమ్' పేరిట సిఖ్ యువత కోసం ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఆలోచనలకు, ఆకాంక్షలకు పరిమితులు పెట్టుకోవద్దని ఈ సందర్భంగా యువతకు దిశా నిర్దేశం చేశారు. కలలు కనడం ఎంత ముఖ్యమో, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడటం కూడా అంతే ముఖ్యమన్నారు. గెలుపోటముల గురించి ఆలోచించొద్దని, లక్ష్యాన్ని చేరుకునే వరకూ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాలని సూచించారు. కృషి, పట్టుదల లేకుండా ఏ కల సాకారం కాదన్నారు. ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకుండా, నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సిఖ్ సొసైటీ ప్రతినిధులు తేజ్ దీప్ కౌర్, గగన్ కోహ్లీ, సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

పాట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

**మొదటిపేజీ తరువాయి**

బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడిరచింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా..



రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

**న్యూఢిల్లీ, నినాదం:**

అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరిచింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు- హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.



# పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్టును సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# లంబాడీల భోగ్ బండారో



## తొమ్మిది పొయ్యిలపై వంటలు

## నేడు బోర్లగూడెంలో గిరి దేవతలకు నైవేద్యం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నేటి హైటెక్ యుగంలో లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటున్నారు. ఇందు కోసం తండాల్లో తమ ఆచార వ్యవహారాలను ఇంకా కొనసాగిస్తున్నారు. ఒక మహోన్నత ఆలోచనతో పవిత్రమైన ఆచారాలను కలిగి ఉన్న లంబాడీలు నైతిక విలువలు, మానవీయ విలువలు పాటించి వారి సంస్కృతిని పరిరక్షించుకున్నారు. లంబాడీల సంస్కృతీ సంప్రదాయాలు కట్టుబాట్లు ఎంతో గొప్పవి ప్రత్యేకమైనవి. ఇప్పటికి కూడా తండాలలో తమ ఆచార వ్యవహారాలను పాటిస్తూనే ఉన్నారు. లంబాడీలు ప్రతి ఏటా ఉగాది,దసరా పండుగలకు ముందు భోగ్‌భండారో పండుగను నిర్వహిస్తారు.

**నేడు బోర్లగూడెంలో భోగ్ భండారో**

గిరిజన లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ -జగదాంబ బోగ్ భండారోను లంబాడీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం తండావాసులు గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని తండా వాసులు చందాలు పోగు చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కోరిన కోర్కెలు తీర్చే హేమాసాథ్ మహారాజ్‌కు మొక్కులు సమర్పిస్తారు. తండా వాసులు ఇంటికో కొబ్బరి కాయలు తెచ్చి మొక్కులు తీర్చుకుంటారు. చుట్టుపక్కల మండలాల గ్రామాల నుంచి వందలాది మంది ఇక్కడికి చేరుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు.

**గిరిదేవతలకు నైవేద్యం**

లంబాడీలు ఎంతో పవిత్రంగా తొమ్మిది కట్టెల పొయ్యిలపై తొమ్మిది రకాల వంటలు వంటలు తయారు చేసి దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. శ్రీరాం మహారాజ్ కి (చుర్మో), బాలాజీకి (పప్పుచారు), హనుమాన్ కి (చుర్మో), లకన్ గిరి మహారాజ్‌కి (జళ్ భోగ్) హేమాసాత్ మహా -రాజ్ కి (బండారో), సేవాలాల్ మహారాజ్ కి (కడావో), మేరామాయాడీకి (ఖీర్), సరస్వతికి (చుర్మో), వాగోబాకు (చుర్మో) నైవేధ్యాలను సమర్పిస్తారు. అనంతరం దేవాలయం ఆవరణలో చప్పిడి పప్పన్నంతో అన్నదానం నిర్వహిస్తారు.



# ఏకాత్మతా మానవవాద సిద్ధాంత కర్త దీన్ దయాళ్



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జన సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎంఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింపజేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాథరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్ జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్ లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

రామకిష్టయ్య సంగన భట్ల...9440595494

## మీ ఇంట్లో నూనెలు మంచివేనా?!



అనలతల్పమైన నూనెలో చక్కగా వేయించిన పకోడీలు తింటుంటే మజా అనిపిస్తుంది. సలసల మసిలే ఆయిల్‌లో మునకేసిన బజ్జీలు ప్రియంగా తింటాం. అంతెందుకు.. ఇంట్లో తిరగమోతలో కాస్త నూనె ఎక్కువగా వెయ్యమని ఆర్డర్లు జారీ చేస్తుంటాం. పండుగల వేళ పిండి వంటలు సరేసరి! జిహ్వ చాపల్యం కొద్దీ నూనెలో మునిగి తేలిన పదార్థాల చుట్టూ తిరుగుతుంటారు చాలామంది! అయితే, ఆయిల్‌ఫుడ్‌తో అంటకాగితే గుండెకు ముప్పు తప్పదు. ఆయిల్ బ్రాండ్ ఏదైనా నూనె పదార్థాలు మితిమీరి తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగి గుండె సమస్యలకు దారితీస్తుంది.

**వనస్పతి:** ప్రస్తుతం అనేక కుటుంబాలు వనస్పతి ని విరివిగా వాడుతున్నాయి. కానీ దాన్ని తయారు చేసే ప్రక్రియలో హైడ్రోజనేషన్ చేస్తారు. ఈ ప్రక్రియలో ట్రాన్స్‌ఫ్యాట్స్ ఉత్పత్తి అవుతాయి. వాటివల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగి మంచి కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. దీన్ని పూర్తిగా వాడకపోవడం ఉత్తమం.

**పామ్ ఆయిల్:** తక్కువ ధరకే లభించే ఈ పామ్ ఆయిల్‌ను హోటల్స్, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అత్యధికంగా వాడుతుంటారు. కానీ, ఇందులో ఉండే సాచురేటెడ్ ఫ్యాట్స్ గుండెలోని ధమనుల్లో ప్లాక్ పేరుకుపోయేందుకు దారి తీస్తాయి. పామ్ అయిల్ వాడకం వల్ల కొలెస్ట్రాల్ పెరగడంతో పాటు గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.

**రిఫైన్డ్ ఆయిల్:** రిఫైన్డ్ సన్‌ఫ్లవర్, సోయాబీన్, కార్న్ ఆయిల్ వంటివి ఆరోగ్యకరమైనవిగానే కనిపించినా, తయారీ ప్రక్రియలో సహజ పోషకాలను కోల్పోతాయి. వాటిలో రసాయన అవశేషాలు, ఆక్సిడైజ్డ్ ఫ్యాట్స్ చేరడంతో శరీరానికి హాని చేకూరుతుంది. వీటిలో ఒమేగా-6 ఫ్యాటీ యా సిడ్స్ అధికంగా ఉండటం వల్ల ఇన్ఫ్లమేషన్ తలె త్తుతుంది. రిఫైన్డ్ నూనెలకు బదులు తక్కువ ప్రా సెస్ చేసిన నూనెలను మితంగా వాడటం మంచిది.

# మార్కెట్

### ఈపీఎఫ్ఓ ఏటీఎం

## విత్‌డ్రా సదుపాయం

బ్యాంకు ఖాతా మాదిరిగా ఈఎఫ్ఓవో చందాదారులు ఏటీఎం ద్వారా తమ పీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకునే సదుపాయం త్వరలో అందుబాటులోకి రానుంది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఈపీఎఫ్ఓ ఈ సదుపాయాన్ని ప్రవేశపెట్టనుంది. సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారని 'మనీ కంట్రోల్' పేర్కొంది. అక్టోబర్ రెండో వారంలో ఈ సమావేశం జరగనుందని సంబంధిత వర్గాలను ఉటంకించింది. ఏటీఎం నగదు విత్‌డ్రా సదుపాయాన్ని ఈ ఏడాది జూన్ నుంచే అందుబాటులోకి తేనున్నట్లు కార్మికశాఖ తొలుత ప్రకటించింది. ఇందుకోసం దీనికి సంబంధించిన ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా సిద్ధం చేసింది. అయితే, విత్‌డ్రాలకు సంబంధించి విధించాల్సిన పరిమితి గురించి బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరిమితి విధించకపోతే 'భవిష్యనిధి' అసలు లక్ష్యం నీరుగారిపోతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ బోర్డు దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓకు 7.8 కోట్లమంది చందాదారులు ఉన్నారు. వీరికి చెందిన సుమారు రూ.28 లక్షల కోట్ల కార్పస్ ఈపీఎఫ్ఓ వద్ద ఉంది. అయితే, అత్యవసర సమయాల్లో వ్యక్తుల నగదు అవసరాలను తీర్చడానికి పీఎఫ్ మొత్తాలను ఉపసంహరించుకునే సదుపాయం తేవాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు అవసరమైన ఐటీ సేవలను సిద్ధం చేయడంతో పాటు ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు బ్యాంకులు, ఆర్‌బీఐతో కూడా కార్మికశాఖ చర్చించింది. ఏటీఎం తరహాలో ప్రత్యేక కార్డును సభ్యులకు ఈపీఎఫ్ఓ జారీ చేయనుంది. ఏటీఎం కార్డులా ఈ కార్డు పనిచేస్తుంది. ట్రస్టీల బోర్డు సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకున్న తర్వాత విత్‌డ్రాలకు సంబంధించి మరింత స్పష్టత రానుంది.

# స్టాక్ మార్కెట్‌లో నష్టాల పరంపర

## సెన్సెక్స్ 386 పాయింట్లు డౌన్..!



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వరుస నష్టాల్లో కొనసా గుతున్నాయి. మంగళవారం సైతం సూచీలు పతనమ య్యాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,917.65 నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు మరింత పతనయ్యాయి. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నా.. చివరకు మళ్లీ దిగజారాయి. ఇంట్రాడేలో 81,607.84 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. 82,045.47 పాయింట్ల గరిష్టానికి చేరింది. చివరకు 386.47 పాయింట్లు తగ్గి 81,715.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 112.60 పాయింట్లు తగ్గి 25,056.90 వద్ద స్థిరపడింది. దాదాపు 1,535 షేర్లు లాభపడగా.. 2,445 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 0.9శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5శాతం తగ్గాయి. నిఫ్టీలో టాటా మో టార్స్, విప్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షి యల్, హీరో మోటోకార్ప్ భారీగా నష్టపోయాయి. హెచ్‌యూఎల్, నెస్లే, ఎన్‌టీపీసీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు ఆటో, ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ 0.5 నుంచి 2శాతం వరకు నష్టపోయాయి. 'మోర్ఫీ రిచర్డ్స్' బ్రాండ్‌ను కొనుగోలు చేయడంతో బజాజ్ ఎలక్ట్రికల్స్ షేర్లు లాభపడ్డాయి. టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్ప్, ఇండియన్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అసహి ఇండియా, కెనరా బ్యాంక్, ఆధార్ హౌసింగ్, మారుతి సుజుకి, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, ముత్తూట్ ఫైనాన్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టాటా స్టీల్ సహా 170కి పైగా స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి.

## హెచ్-1బీ వీసా భయాలు.. మరోరోజు నష్టాల్లోనే సూచీలు



దేశీయ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి హెచ్-1బీ వీసా ఆందోళనల ప్రభావంతో సూచీల్లో ప్రతికూల సెంటిమెంట్ కొనసాగుతూనే ఉంది. ఉదయం 9.31 గంటల సమయంలో సెన్సెక్స్ 344 పాయింట్లు నష్టపోయి 81,757 ట్రేడవు తుండగా.. నిఫ్టీ 106 పాయింట్లు కోల్పోయి 25,063 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో ట్రెంట్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఆసియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు తగ్గి, 88.80 వద్ద జీవనకాల కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఇది తాత్కాలికంగా తమకు మేలు చేస్తుందని ఎగుమతిదారులు పేర్కొంటున్నా, దేశ ఆర్థికవ్యవస్థకు మాత్రం ఆందోళనకరమే. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. తాజాగా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హెచ్-1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచిన అమెరికా ప్రభుత్వం.. వీటికి సంబంధించి కొత్త నిబంధనలు తీసుకువచ్చే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వాటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ ఫీజు పెంపుతో కెరీర్‌లు గాడి తప్పుతాయని, కమ్యూనిటీలు అస్థిరపడతాయని ప్రవాస భారతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.



## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

**78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!**

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ. 1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ. 17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

# వాట్సప్‌లో మరో అద్భుత ఫీచర్.. మెసేజ్‌లు మీకు నచ్చిన భాషలో!

మెటాకు చెందిన ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ మరో అద్భుతమైన సదుపాయాన్ని యూజర్లకు అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా మెసేజ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇదివరకే వాయిస్ మెసేజ్‌లను టెక్స్ట్ రూపంలో అందించే సదుపాయం తెచ్చిన వాట్సప్.. తాజాగా మెసేజ్‌లను నచ్చిన భాషలో చదువుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ భాష అంతరాలను తొలగించనుందని వాట్సప్ తన బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొంది. తాము తీసుకొచ్చిన ఈ ఫీచర్ వ్యక్తిగత చాట్స్‌తోపాటు, గ్రూప్ సందేశాలు, ఛానల్‌లో వచ్చే సందేశాలకూ పనిచేస్తుందని వాట్సప్ పేర్కొంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు ఈ ఫీచర్‌ను రోల్ ఔట్ చేస్తున్నట్లు తెలిపింది. అంటే త్వరలో యూజర్లందరికీ ఇది అందుబాటులోకి రానుంది. ఆండ్రాయిడ్‌లో ఇంగ్లిష్, స్పానిష్, హిందీ, పోర్చుగీస్, రష్యన్, అరబిక్ భాషలకు సపోర్ట్ చేస్తుంది. ఐఓఎస్‌లో మొత్తం 19 భాషలను ఇది అనువదించగలదు. వాట్సప్‌లో వచ్చే సందేశాన్ని మీరు అనువాదం చేయాలనుకుంటే ఆ సందేశంపై లాంగ్ ప్రెస్ చేయాల్సిఉంటుంది. అక్కడ మీకు ట్రాన్స్‌లేట్ అనే ఫీచర్ కనిపిస్తుంది. అప్పుడు మీరు ఏ భాషలోకి అనువదించాలని అనుకుంటున్నారో దాన్ని ఎంపిక చేసుకుంటే సరిపోతుంది. ఆండ్రాయిడ్ కావాలంటే ఆటోమేటిక్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను కూడా ఎంపిక చేసుకోవచ్చు. అప్పుడే వచ్చే ప్రతి సందేశం కూడా ఆటోమేటిక్‌గా అనువాదం అవుతుంది. ఈ అనువాద ప్రక్రియ డివైజ్‌లోనే జరుగుతుందని, వాట్సప్ ఈ సందేశాలను చదవబోదని తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. వాట్సప్‌కు ఇటీవల ఏఐని జోడించిన నేపథ్యంలో ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది. భవిష్యత్‌లో మరిన్ని భాషలకు ఈ అనువాద సదుపాయం విస్తరించనుంది.




## రూ.49,999కే ఓలా స్కూటర్లు

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి తెరతీసింది. ఇందులో భాగంగానే నవరాత్రుల సందర్భంగా ఓలా మూరత్ మహోత్సవ్ కింద ఎస్1 స్కూటర్లు, రోడ్‌స్టర్ ఎక్స్ మోటర్‌సైకిళ్ల ప్రారంభ ధరను రూ.49,999గానే నిర్ణయించింది. ఈ 9 రోజులపాటు ఈ ధరలు అందుబాటులో ఉంటాయి.

ఎస్1 ఎక్స్ 2కిలోవాట్స్, రోడ్‌స్టర్ ఎక్స్ 2.5కిలోవాట్స్ మోడల్స్ రూ.49,999కే లభిస్తాయి.

ఎస్1 ప్రోప్లస్ 5.2కిలోవాట్స్, రోడ్‌స్టర్ ఎక్స్‌ప్లస్ 9.1కిలోవాట్స్ మోడల్స్ ధర 99,999గా ఉన్నది.

ఫ్లస్ రేంజ్ 4680 భారత్ సెల్ బ్యాటరీ ప్యాక్స్‌తో వస్తున్నాయి. ఇది పరిమితకాల ఆఫర్. ముందొచ్చినవారికే దక్కుతాయి.

# మోడు వారిన వలస కూలీల బతుకులు

## వలస కూలీల అడ్డ జవహర్ నగర్ గడ్డ



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 24 (నినాదం):** మినీ భారత్‌గా పేరుగాంచిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వలస కూలీల బాధలు వర్ణనాతీతం. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత హైదరాబాద్ మహానగరానికి వలస కూలీల తాకిడి బాగా పెరిగింది. ముఖ్యంగా వలస కూలీలు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలైన జవహర్ నగర్, పీర్జాదిగూడ, మేడిపల్లి, గాజులరామారం, కుత్బుల్లాపూర్, కీసర, ఘట్కేసర్, తదితర ప్రాంతాల్లో వలస కూలీలు తమ తాత్కాలిక స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఉదయం 6 గంటలకల్లా కూలి అడ్డా ప్రాంతాలకు పని కోసం వెళ్లి పని కోసం అడ్డాల మీద నిరీక్షిస్తున్నారు. రోజూ పని దొరక్క పస్తులు ఉంటున్నారు. ముఖ్యంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వలస కూలీల జీవితాలు వారి బాధలు వర్ణనాతీతం, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు మావి అంటూ వలస కూలీలు తమ బాధను మీడియా ముందు వెల్లబోసుకున్నారు. ముఖ్యంగా వలస కూలీలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉమ్మడి నల్గొండ ఖమ్మం కరీంనగర్ ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, తాడిపత్రి, డోన్, తదితర ప్రాంతాల నుండి వలస కూలీలు తన జీవన బతుకుదెరువుకై హైదరాబాద్ లోని జవహర్ నగర్ కు వలస వచ్చి తమ జీవితాలను నిత్యం బతుకు పోరాటంలో కాలం వెళ్లదీస్తున్నారు. వారు తమ సొంత ఊర్లో చిన్న కమతాలు వల్ల వ్యవసాయానికి సరిపడా కమతాలు లేక జీవనోపాధికై జవహర్ నగర్ కు వలస బాట పట్టారు. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు హైదరాబాద్ ప్రాంతానికి జీవనోపాధికై తరలివచ్చిన వారికి ఇక్కడ పని దొరక్క అర్ధాకలి తో జీవిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాదులోని రియల్ ఎస్టేట్ రంగం కుంటు పడడంతో నిర్మాణరంగం ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ప్రస్తుతతరుణంలో నిర్మాణ రంగ కూలీలైన వలస కూలీల బతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రకారం తెలంగాణలో సుమారు 2,11846 మంది నమోదిత వలస కార్మికులు ఉన్నారని మరియు వారిలో దాదాపు 30 శాతం మంది హైదరాబాదు పరిధిలో పనిచేస్తున్నారని హైదరాబాదులో పనిచేసేవాళ్ల 50% కంటే కొంచెం ఎక్కువమంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని మిగిలిన వారు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం వలస వస్తున్నారని తెలిపారు. 1990 లలో హైదరాబాదులో ప్రైవేటీకరణ రంగం భారీ సమాచార సాంకేతిక విద్యుత్ సరళీకరణ తర్వాత మౌలిక సదుపాయాలను సృష్టించాల్సిన అవసరం ఏర్పడినందున తద్వారా సౌకర్యవంతమైన వేతనాలతో కూడిన మాన్యువల్ శ్రమకు తగిన డిమాండ్ పెరిగింది. దీనితో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరప్రదేశ్, బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, వంటి ఇతర రాష్ట్రాల నుండి వేలాదిమంది కార్మికులు పని వెతుక్కుంటూ హైదరాబాద్కు రావడం ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం భూమి కోడి కనీసం ఆరోజు పని దొరుకుతుందని ఆశిస్తున్నారు. హైదరాబాదులో ఈ వలస అడ్డాలు కొన్ని అంచనాల ప్రకారం 60 వేల కంటే ఎక్కువ మంది కార్మికులకు వసతి కల్పిస్తున్నాయి. వారు ఎక్కువ మంది గ్రామీణ వరసదారులు కార్మికులు ప్రధానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో నివాస మరియు వాణిజ్య స్థలాలలో నిర్మాణ రంగంలో పాల్గొంటున్నారు. ఈ రకమైన నిర్మాణ పనులు తాపీ పని నుండి వడ్రంగి ప్లంబింగ్ మరియు ప్లాస్టింగ్ వరకు ఉంటున్నాయి. ఈ రకమైన వలస కార్మికులు కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ప్రాంతాల్లోనే కాక చుట్టుపక్కల ప్రాంతాలైన దమ్మాయిగూడ నాగారం కీసర తదితర ప్రాంతాల్లో ఈ వలస కార్మికులు విస్తరించి ఉన్నారు.

### సొంత ఊర్లో పని దొరక్క జవహర్‌నగర్ వచ్చాం

**- తురపాటు శ్రీను, బచ్చన్నపేట**



సొంత ఊర్లో పని దొరక్క ఉపాధి కోసం జవహర్ నగర్ ప్రాంతానికి వలస వచ్చాము. ఉన్న ఊర్లో రోజువారి కూలీ పనులు లేక పస్తులు ఉండలేక పని కోసం జవహర్ నగర్ వచ్చి వలస కూలీలుగా పని చేస్తున్నాం.

### రోజువారీ పనుల కోసం అడ్డా మీదికి వెళ్తున్నాను

**- రంగస్వామి పత్తికొండ కర్నూలు**



కర్నూలు జిల్లాలోని పత్తికొండ. మా గ్రామంలో మా ఊరు తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పని దొరకక దూర ప్రాంతమైన హైదరాబాదుకు వలస వచ్చి జవహర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్నాము. రోజువారి పనుల కోసం అడ్డా మీదికి వెళ్తున్నాను. రోజువారి పనులు దొరకడం లేదు. పూట గెలవడానికి ఇబ్బందిగా ఉంది. ఇంటికి రాయి కట్టలేక ఇబ్బంది పడుతున్నాము.

### పెయింటర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాను

**- దాస్ అద్దంకి, ఒంగోలు జిల్లా**



మాది ఒంగోలు జిల్లాలోని అద్దంకి మా పరిసర ప్రాంతాల్లో పని దొరకక హైదరాబాద్ నగరంలోని జవహర్ నగర్ కు వలస వచ్చాను. పెయింటర్ గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఇక్కడ సరియైన పని దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను.

## అల్వోర్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**అల్వాల్, సెప్టెంబర్ 24 (నినాదం):** బతుకమ్మ, దసరా శరన్న రాత్రులను పురస్కరించుకొని అల్వాల్ హిల్స్ లో గల అల్వోర్స్ జూనియర్ కళాశాల యందు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటపాటలతో ఉపాధ్యాయులు విద్యార్థినిలకు ఉత్సాహాన్ని నింపారు. శివుడి ముద్దుల గుమ్మ. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలతో ఆడి పాడారు. డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువులతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉన్నటువంటి ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## బాధితులను పరామర్శించిన చీఫ్ విప్



**వికారాబాద్, సెప్టెంబర్ 24(నినాదం):** కోట్‌పల్లి మాజీ సర్పంచ్ నక్కల బంధయ్య తల్లి ఎల్లమ్మ హైదరాబాద్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఈ విషయం తెలుసుకుని బుధవారం ఆసుపత్రి కి వెళ్ళి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడ ఉన్న వైద్యులకు సూచించారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ అందుబాటులో ఉండరు



**వికారాబాద్, సెప్టెంబర్ 24(నినాదం):** వికారాబాద్ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ నెల 25నుండి 30 వరకు అందుబాటులో ఉండటం లేదని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రజా భవన్ నుండి బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంపై న్యాయ నిపుణులతో అధికారులతో శాసనసభ కార్యాలయంలో రోజువారి సమావేశాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అన్యధా భావించ కుండా ఈ విజ్ఞప్తిని పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని కోరారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నాచారం, సెప్టెంబర్ 24 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కమాన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, స్థానిక నాయకులు కట్టర భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, అల్లి దేవేందర్**



**చేవెళ్ల సెప్టెంబర్ 24(నినాదం):** మున్సిపల్ కార్మికులకు జీ ఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ అల్లి దేవేందర్ అన్నారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లో మొయినాబాద్ మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు, యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు తదితర బెనిఫిట్స్ అన్ని కల్పించాలని లేనిపక్షంలో విధుల బహిష్కరించి నిరవధిక సమ్మెకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిఐటియు ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ అజీజ్ నగర్ అధ్యక్షులు దప్పు మహేందర్, సిఐటియు నాయకులు మేకల అశోక్ నాగేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ సురేష్ కుమ్మ కృష్ణ జగన్ ఏసు నరసింహ వెంకటేష్ ప్రమీల కృష్ణవేణి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్, ర్యాగింగ్‌లకు దూరంగా ఉండాలి

## చట్టాలు, శిక్షలపై మల్కాజిగిరి పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్24,(నినాదం):** మల్కాజిగిరి పోలీసు విభాగం ఆధ్వర్యంలో జాగృతి ఇంటర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ అవగాహన సమావేశంలో మూడు అంశాలపై విశేషంగా చర్చ జరిగింది. మాదక ద్రవ్యాల నివారణ యువతలో డ్రగ్స్ అలవాటు వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక సామాజిక నష్టాలను పోలీసులు వివరించారు. డ్రగ్స్ వాడకం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబం సమాజానికి కూడా ప్రమాదకరమని స్పష్టం చేశారు. నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ యాక్ట్ ప్రకారం డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, వాడకం చట్ట విరుద్ధమని, దానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష వరకు విధించవచ్చని వివరించారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 100 నంబర్ లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, డిజిటల్ లావాదేవీలలో ఎదురయ్యే మోసపూరిత పద్ధతులను ఉదాహరణలతో వివరించారు. ఫిషింగ్ లింకులు, మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ హరాస్మెంట్ వంటి సైబర్ నేరాల నుండి రక్షణ కోసం అనుసరించాల్సిన జాగ్రత్తలు చెప్పారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు, తెలియని లింకులు క్లిక్ చేయరాదు, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అంటీ ర్యాగింగ్ అవగాహన కళాశాలలలో ర్యాగింగ్ చేయడం ఒక గంభీరమైన నేరమని, ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం జైలు శిక్ష రుసుము విధించబడవచ్చని వివరించారు. సీనియర్లు, జూనియర్ల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలని, ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించడానికి విద్యార్థుల సహకారం ముఖ్యమని తెలిపారు. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థులు ఎటువంటి భయాందోళన లేకుండా తక్షణం కాలేజీ యాజమాన్యం లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని, డ్రగ్స్ వ్యసనం, సైబర్ సెక్యూరిటీ, ర్యాగింగ్ నివారణపై పలు ప్రశ్నలు అడిగి స్పష్టమైన సమాధానాలు పొందారు. మల్కాజిగిరి పోలీసు అధికారులు సమాజంలో నేరాలు తగ్గించేందుకు యువతలో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మీ సహకారమే సురక్షిత సమాజానికి బలం" అని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా చట్టాన్ని గౌరవిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ అధికారులు సునీల్ కుమార్, శ్రీనివాస్, రాజేష్, ఇతర అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారిలో కుంచపు లక్ష్మి, ఎర్రోళ్ళ ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం. రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి పథకము ద్వారా ఆర్థిక సాయం పొందుటకు దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో మంజూరైన పత్రాలను బుధవారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రెండు లక్షల పదివేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు అనారోగ్యాలతో ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరి బిల్లు చెల్లించడం ఇబ్బందిగా మారిన సమయంలో సి ఎం ఆర్ ఎఫ్ పథకంలో ఆర్థిక సాయం పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మహమ్మద్ చాంద్ పాషా, సంజీవ్, రవి గుప్తా, చోటు, నరేంద్ర సింగ్, నాయక్, రఘు గౌడ్, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపో మేనేజర్‌గా వేణుగోపాల్



**అల్వాల్, సెప్టెంబర్24 (నినాదం):** కుషాయిగూడ డిపో మేనేజర్ గా వి వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ డిపోలో డిపో మేనేజర్ గా పనిచేసిన మహేష్ కుమార్ హెడ్ ఆఫీస్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో డిపో మేనేజర్ గా వేణుగోపాల్ బాధ్యతల స్వీకరించడం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండక్టర్లు డ్రైవర్లు సమయపాలన పాటిస్తూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిపో అభివృద్ధికి తోడ్పడగలరు.

# పవిత్రతకు, భక్తికి దారితీసే మార్గం ఆలయ ముఖద్వారం





## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 –జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తీలోని వైష్ణవి దుర్గా దేవాలయం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయం ముఖద్వారం ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ముఖద్వారం అనేది దేవాలయానికి "ప్రవేశ ద్వారం" మాత్రమే కాదు, అది పవిత్రతకు, భక్తికి దారితీసే మార్గానికి సంకేతమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, దేవాలయం కమిటీ ఛైర్మన్ శ్రీకాంతాచార్యులు, కమిటీ సభ్యులు జైహింద్, రాఘవేంద్ర, సత్య రాజు, లలితా, అశ్విని, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, బాబు గౌడ్, బ్రహ్మానంద చారి, శశిధర్, ముంతాజ్, సాజిద్, బండ మహేందర్, మనోజ్, నర్సింగ్, ప్రభాకర్, నాగరాజు, ప్రభాకర్, మైమూద్, విఘ్నేష్, సంతోష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తా..

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ "వీజీ కమ్యూనిటీ" వాసుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ "వీజీ విల్లాస్" ను సందర్శించారు. ఈ సందర్భంగా దండమూడి కమాన్ నుంచి మెయిన్ కమాన్ నుంచి వీజీ విల్లాస్ వైపు వచ్చే ప్రధాన రహదారి గుంటల మయంగా మారిందని తద్వారా వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని వీజీ విల్లాస్ వాసులు ఎమ్మెల్యే ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రోడ్లు గుంతలమయంగా మారిందని, సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, వర్షపు నీరు నిల్వఉండకుండా చర్యలు చేపడుతామని భరోసా ఇచ్చారు. అనంతరం "వీజీ విల్లాస్" కొత్తగా ఎన్నికైన కార్యాలయ నిర్వాహకులు జగన్, మోహన్ రెడ్డి (ఛైర్మన్), బిజు (వైస్ చైర్మన్), రాజశేఖర్ రెడ్డి (జాయింట్ సెక్రటరీ), రవీందర్ రావు (కోశాధికారి) వామన్ రావు (డైరెక్టర్) లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజీ విల్లాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

## మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన కుటుంబసభ్యులు




**వికారాబాద్, సెప్టెంబర్ (నినాదం ):** జిల్లా పరిధిలోని కామారెడ్డి గూడకు చెందిన స్వాతి మృతి పట్ల సమగ్రమైన విచారణ జరిపించి నిందితులు మహేందర్ రెడ్డిని అతని కుటుంబ సభ్యుల పైన సమగ్రమైన విచారణ జరిపించి శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం ( పివో డబ్ల్యూ) ఆధ్వర్యంలో బుధవారం మహిళా కమిషన్ ను స్వాతి కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జీ అనసూయ, కార్యదర్శి వై గీతా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడెం కు చెందిన స్వాతి హత్య సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం కేసు ఉద్దేశపూర్వకంగా నీరు కారుస్తున్నారనేది అర్థమవుతుందని అన్నారు. స్వాతి మహేందర్ రెడ్డి పెళ్లి చేసుకున్నప్పటి నుండి జరిగిన పరిణామ క్రమం అంతా కూడా కులదూరంకార చర్యగా కనిపిస్తుందని చెప్పారు.

వివాహమైనప్పటి నుండి ఆమెను మానసికంగా శారీరకంగా మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయా కారణాలతో ఉద్దేశపూర్వకంగా వేదించారని తెలిపారు. గర్భవతిగా ఉన్నప్పుడు బ్రూన హత్యకు పాల్పడ్డారని అన్నారు. స్వాతి గర్భవతి కావడంతో సమయం గడిచిపోయి అబార్షన్ చేయడం కుదరకపోవడంతో ఆమెను ఎలాగైనా అంతమొందించాలని కుటుంబ సభ్యులు అంతా కలిసి ప్లాన్ వేసుకుని మహేందర్ రెడ్డి ఒక్కడే నిందితుడుగా ఉండే రకంగా చిత్రీకరించి కుటుంబ సభ్యులందరి అండదండలతో వాళ్ల ప్రోత్సవంతో మహేందర్ రెడ్డి ద్వారా స్వాతిని కిరాతకంగా హత్య చేశారని అన్నారు. ఇప్పటివరకు స్వాతి హత్య కు గు రోజులు గడుస్తున్నా తన శరీర భాగాలు గుర్తించలేకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఈ హత్యకు కారకులైన వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. మహిళా కమిషన్ ను కలిసిన దాంట్లో స్వాతి తండ్రి బి రాములు, బందయ్య , రామచంద్రి, శివకుమార్. ఉన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

## అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, సెప్టెంబర్ 24 ( నినాదం):** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యనగర్ కాలనీ ఫేజ్ 2లోని దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నవరాత్రులు మహిళ శక్తి ప్రాధాన్యతను గుర్తుచేసే పవిత్ర సందర్భమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో భక్తి, సాంఘిక సేవలకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు డోలి రమేష్, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శరణ్ గిరి, యాదగిరి గౌడ్, జావేద్ స్థానిక కాలనీవాసులు, భక్తులు, హాజరై విజయవంతం చేశారు.

### దసరా సెలవుల్లో తరగతులు నడుపుతున్న..

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరణ




**చేవెళ్ళ సెప్టెంబర్ 24(నినాదం):** దసరా సెలవుల్లో విద్యాసంస్థల నడుపుతున్న యజమానియంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలోని మేదా మౌంట్ సరి పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్న, ఎస్ఎఫ్ఐ నాయకులు తరగతులను బహిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవు క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న పాఠశాలలపై చెరువులు తీసుకోవాలని అధికారులను కోరారు, లేనిపక్షాన ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యా శాఖ అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ ,విఘ్నేశ్ , నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో ఆటోడ్రైవర్ అదృశ్యం



**జవహర్ నగర్, సెప్టెంబర్ 24 (నినాదం):** ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర సబ్బినేటి శివకుమార్ (32) తన భార్య శ్రీలత ఇద్దరు పిల్లలతో బి జె ఆర్ నగర్ వాటర్ ట్యాంకు దగ్గర నివాసం ఉంటున్నారు. ఈనెల 22వ తేదీన సాయంత్రం 6 గంటలకు శివకుమార్ తన కొడుకు వైద్య నివేదికలను తీసుక వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం భార్య శ్రీలత చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. శివకుమార్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ లో ఉంది. ఈ మేరకు శ్రీలత జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నిమ్మపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన విప్**





**వేములవాడ, సెప్టెంబర్ 24 (నినాదం) :**

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిధిలో 18 లక్షల 31 వేల విలువైన 52 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు అందజేశారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు సుంకే మాధవి ఇంటి స్లాబ్ నిర్మాణాన్ని విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. నిమ్మపల్లిలో 52 ఇందిరమ్మ మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు. గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాల్ లను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయానికి లక్ష రూపాయల విరాళం

**గుడి గోశాలకు వీధి దీపాల అందజేత**

**వేములవాడ, సెప్టెంబర్ 24 (నినాదం)**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంకు ఓ భక్తుడు రూ. 1,00,116 విరాళంగా అందించారు.జగిత్యాల జిల్లాకు చెందిన కొత్తపెల్లి సత్యనారాయణ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో బుధవారం ఆలయ అధికారులకు అందించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ యజమాని సుమన్ శర్మ రాజన్న గుడి గోశాల కోసం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

## చంద్రఘంట అవతారంలో అమ్మవారు

**వేములవాడ, సెప్టెంబర్ 24 (నినాదం)**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు అమ్మవారు రాజేశ్వరి దేవి మరియు చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం అర్చకులు విశిష్ట పూజలు నిర్వహించారు. లక్ష్మీ గణపతి స్వామికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం, రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభిషేకం, షష్టి ఉపచార పూజలు జరిగాయి. అలాగే, గాయత్రీ హెూమం, పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని, రాజన్నను దర్శించుకున్నారు.



## ఆర్‌ఎస్‌ఎస్ శత సంవత్సర వేడుకలు విజయవంతం చేద్దాం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

**వేములవాడ, సెప్టెంబర్ 24 (నినాదం)**

ఆర్‌ఎస్‌ఎస్ శత సంవత్సర ఉత్సవ విజయదశమి వేడుకలలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు నిర్వహించే ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షుడు కట్కం శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు ఫ్లెక్సీ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ పుట్టినరోజు ఫ్లెక్సీ చించడం మీ అసమర్థత చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మాండ్లు, బిల్లా కృష్ణ హరి, మహంకాళి శ్రీను, మామిండ్ల లక్ష్మీరాజ్యం, జవ్వాజి శేఖర్, మెరుగు లక్ష్మణ్, వాసం మల్లేశం, గుంటి కనకయ్య, అన్నం నరసయ్య, నేరెళ్ల సాయి, గుడిసె మనోజ్, రేగుల శ్రీకాంత్, జడల నరసయ్య, లాల శేఖర్, సిరివేరి బాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)**

కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 6 నెలలు వయస్సున్న ఇద్దరు మగ శిశువులను విశాఖపట్నం, మేడ్చల్ మల్కాజ్గిరి చెందిన ఇద్దరు పిల్లలు లేని దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి సి పి ఓ పర్వీన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఎల్ సిపిఓ రాజు, రాజ్ కుమార్, సాదినేని రమేష్ పాల్గొన్నారు.

# చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధికి కృషి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, సెప్టెంబర్ 24 (నినాదం)**



చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి మరియు వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక, 93 వ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామన్నారు. పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో నమోదు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి మరియు వినియోగదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు డిమాండ్**

**జమ్మికుంట సెప్టెంబర్ 24 (నినాదం)**



హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్ రావు మాట్లాడుతూహుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్, పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్, పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తుల నుండి వేల రూపాయలు తీసుకుని ఉద్యోగంలో పెట్టుకోవడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు. దానివలన హాస్పిటల్ కు వచ్చే రోగులను సరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని మీరు ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్లాలని వరంగల్, హన్మకొండ,కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను మోసం చేశారని సంపత్ రావు ఆరోపించారు. ప్రైవేట్ హాస్పటల్స్ తో కుమ్మక్కై లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ దీనిపైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారన కావడంతో సుమారు 20మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని సంపత్ రావు వెల్లడించారు.కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇచ్చిన హాస్పిటల్ కాంట్రాక్టర్ పైన చెర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు.లేనట్లయితే ఇలాంటి అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు.



## చెత్తను నిర్లక్ష్యంగా పడేస్తే చర్యలు తప్పవు

**మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**

**జమ్మికుంట సెప్టెంబర్ 24 (నినాదం)**

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసినట్లయితే జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్.సి.ఐ ప్రాంతంలో చెత్తను వేస్తున్నారని, అటువంటి వారికి భారీ జరిమానా విధిస్తామని మున్సిపల్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రతి వార్డుకు నిత్యం సూపర్ క్యారీ వ్యాన్లు, ట్రాక్టర్లు, ప్రతి రోజు వార్డులకు వస్తాయని, కానీ ప్రజలు గమనించక రోడ్లపై, ఎక్కడపడితే అక్కడ వేస్తూ దోమలు ప్రబలడానికి కారకులు అవుతున్నారని, పర్యావరణాన్ని పాడుచేస్తున్న వారిపై మున్సిపల్ కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలో ప్రజలు అందరూ చెత్తను ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ వాహనానికి అందిస్తున్నారని, కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎఫ్.సిఐ. ప్రాంతంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించి జరిమానా బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సిపాయిలుగా పని చేస్తున్న చెత్తను రోడ్లపై వేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అయి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు గమనించి, చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుధ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానించిన బిజెపి నేతలు

**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)**



గన్నేరువరం మండల ప్రజల రవాణా కష్టాలు తీర్చడం కోసం తన వంతు కృషిచేసి, మానేరు వాగుపై వంతెన కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మలు సన్మానించారు. గన్నేరువరం మండల ప్రజల చిరకాల వాంఛ మానేరు వాగుపై వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయాలనే సంకల్పంతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉన్నారని, ఆ దిశలోనే స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రూ.77 కోట్ల నిధులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సాధించి వంతెన నిర్మాణ పనులకు మోక్షం కల్పించారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , అప్పటి ఎమ్మెల్యే వంతెన నిర్మాణం కోసం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని, నేడు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు పుల్లెల పవన్, సొల్లు అజయ్ వర్మలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలు వేరైనా ప్రజల సమస్యల పరిష్కారం కోసం , అభివృద్ధి పనుల కోసం ఎలాంటి భేషజాలకు పోకుండా నాయకులు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చినప్పుడే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా చెప్పారు.



## గట్లపై కూరగాయల సాగు

**అదనపు ఆదాయం పొందుతున్న మహిపాల్ రెడ్డి**

**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం)**

జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి అనే రైతు వ్యవసాయంలో సరికొత్త ప్రయోగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గట్లపై కూరగాయల సాగు చేసి రైతాంగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గట్లను ఇప్పటి వరకూ వృధాగా వదిలి పెట్టేవారు.వాటిని వినియోగించి బీరకాయ వంటి కూరగాయలు సాగుచేసి ఆయన అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు .ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో రసాయనాల వినియోగం లేకుండాఎరువులు కాషాయాలు అన్నీ ప్రకృతిసిద్ధంగా తీసుకోవడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అదే సమయంలోగట్లపై కూరగాయల సాగు చేయడం వల్ల ఖర్చు తక్కువగా ఉండి మార్కెట్లో మంచి ధరలు లభిస్తున్నాయని ,గట్లపై సాగుచేసిన కూరగాయల అదనపు ఆదాయం పొదుతున్నట్లు తెలిపారు. ఈ విధానం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని రైతులందరూ ఆదాయ దిశగా ముందుకు సాగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోతరవేన కుమార్ యాదవ్ , దుమ్మటి రాము, పమ్మిడి అశోక్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కోలగని శ్రీనివాస్‌కు అవార్డు

**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం)**

ఢిల్లీలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్ట్స్ అండ్ ఆక్టివిటీస్ నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఒకటో డివిజన్, తీగల గుట్టపల్లి తాజా మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రటరీ కోలగని శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం లో వివిధ జిల్లాలలో నుండి అధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను, నిఫా తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ కి అవార్డు దక్కింది..ఈ సందర్భంగా కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ, రక్తదానం ఒకరికి జీవితాన్ని ప్రసాదిస్తుందనే భావనతో అనేక జిల్లాల్లో రక్తదాన శిబిరాలను అత్యధికంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఓ మహత్తర కార్యక్రమమని , అలాంటి కార్యక్రమాల్లో తాను భాగస్వామ్యం కావడం , ఈ సేవకు అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు.



## మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**జమ్మికుంట సెప్టెంబర్ 24 (నినాదం)**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సోదరులు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలో బోర్నపల్లిలో గల శాదిఖాన కమ్యూనిటీ హాల్ పది లక్షల రూపాయలు,హుజూరాబాద్ మండల పరిధిలోని కందుగుల కమ్యూనిటీ హాల్ కు పది లక్షలు,పెద్ద పాపయ్యపల్లి కబరిస్తాన్ ప్రహరీ గోడకు అయిదు లక్షలు,వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గల హసీర్ ఖానాకు నాలుగు లక్షలు అన్ని మొత్తం కలిపి 29 లక్షల విలువ చేసే నిధులను ఎస్డిఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వడమే కాకుండా వాటిని ఆచరణలో పెడుతున్నారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘాపెట్టాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు. పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీం లను



ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని,ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుండా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాఖ్య సంఘాలలో సీఏల చేతివాటం

### పట్టించుకోని అధికార యంత్రాంగం



**మహాదేవపూర్ సెప్టెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సమాఖ్య సంఘాలలో పనిచేస్తున్న సిఏలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే సమాఖ్య సంఘాల్లోని గ్రూపులకు బ్యాంకుల ద్వారా లోన్లు మంజూరు చేయటానికి సిఎ లు వాటికి కావలసిన వ్యవహారాన్ని చూస్తూ ఉంటారు. అయితే గ్రూపు లోన్లు ఇప్పించటానికి ఒక్కొక్క గ్రూపు నుండి రూపాయలు 1000 నుండి 3000 వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. వారికి నెల నెల జీతాలు ఇస్తున్న గ్రూపుల వద్ద నుండి లోన్లు ఇప్పించామని పైన ఖర్చులు ఉంటాయని బహిరంగంగానే గ్రూప్ లీడర్ల వద్ద నుండి లంచాలు వసూలు చేస్తుండటం చర్చనీయాంశమైంది. కొంతమంది అమాయక ప్రజల గ్రూపుల వద్ద మరి ఎక్కువగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొంతకాలంగా ఈ వ్యవహారం నడుస్తున్న ఆ శాఖ అధికారులు మాత్రం తమకేం తెలియదన్నట్లు వ్యవహరిస్తుండటం పట్ల పలువురు మహిళా సంఘాల సభ్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్

# తనిఖీచేసిన డీఎస్పి



**మహాదేవపూర్ సెప్టెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ ఆఫీస్ కు వచ్చినా ఆయన రికార్డులను, కేసు ఫైల్స్ ను తనిఖీ చేసి నేర నియంత్రణలో విచారణ కు సంబంధించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, రెండవ ఎస్ఐ సాయి శశాంక్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నమండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహాముత్తారం



ఆజాంనగర్,లలో విడుతల వారీగా ఆశాలకు ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ పీడియాట్రిషన్, ప్రసాద్ సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**మహాముత్తారం, సెప్టెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మీనాజిపేటలో ఇటీవల మరణించిన గంగినవేని పోచయ్య కుటుంబానికి పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్ రెడ్డి బుధవారం 25 కిలోల బియ్యం అందజేశారు. ముందుగా పోచయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడెత్తుల రవి, కొండి రాజు, బండి రమేశ్, గంగినవేణి రమేశ్, గణేష్ పాల్గొన్నారు.

## పంట పొలాలకు రోడ్డు నిర్మించండి

### ఎంపీడీవోకు రైతుల వినతి



**మహాముత్తారం, సెప్టెంబర్ 24, (నినాదం):** ఏళ్ల తరబడి పంట పొలాలకు రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలకు రోడ్డు నిర్మించాలని అధికారులకు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన రైతులు బుధవారం ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. మహాముత్తారం నుంచి మహబూబ్ పల్లి శివారులో గల సుమారు 2వేల ఎకరాల పంట పొలాలకు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వినతిపత్రంలో పేర్కొన్నారు. తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటివరకు రోడ్లు నిర్మించకపోవడంతో కాలినడకే శరణ్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని రైతులు వాపోయారు. ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న తమను పట్టించుకునే నాధుడు లేడని రైతులు ఎంపీడీవోను వేడుకున్నారు. ఇప్పటికైనా తమ పంట పొలాలకు రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేసి రోడ్డు బాగు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆలోత్ సమ్ము నాయక్, కిషన్ నాయక్, బాదావత్ సారయ్య, వినోద, అజ్మీరా రాజు నాయక్, భైరవేన ఓదెలు రైతులు పాల్గొన్నారు.

# జంతువుల జన్యు వనరుల లక్షణాలను గుర్తించండి

## ప్రొఫెసర్ డాక్టర్ ఏకాంబరం

**మహాదేవపూర్ సెప్టెంబర్ 24, (నినాదం):** జంతువుల జన్యు వనరుల లక్షణాలను గుర్తించడం ద్వారా జన్యు సంరక్షణ వ్యూహాలు రూపొందించవచ్చని అంతరించిపోతున్న జాతులను కాపాడడానికి వీలవుతుందని ప్రొఫెసర్ డాక్టర్ ఏకాంబరం అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణలో పాడి రైతులు, జీవాల పెంపకం దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐ సి ఏ ఆర్ నెట్వర్క్ ప్రాజెక్టు కింద పశు జన్యు వనరులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా పి వి ఎన్ ఆర్ తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యు వైవిద్యం గుర్తింపు జరిగినప్పుడు పంట, పాలు, మాంసం, వూల్ ఉత్పత్తి పెంపు కోసం లక్ష్య ప్రాయమైన సంతానోత్పత్తికి దోహదం చేస్తుందని, పర్యావరణ పరిస్థితులకు, వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యం ఉన్న జాతులను అభివృద్ధి చేసి వ్యవసాయాన్ని స్థిరం చేసుకోవచ్చని వివరించారు. జాతుల చరిత్ర సంబంధాలు తెలిస్తే ఇది భవిష్యత్తు



అవసరాల కోసం పునాది వేస్తుందని రాజకీయాలు మరియు విధానాల రూపకల్పనకు శాస్త్రీయ ఆధారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి పాడి పరిశ్రమకు మరింత ఊతమిచ్చే విధంగా యూనివర్సిటీలోని లాభసాటి పద్ధతులను ప్రత్యక్షంగా చూడటానికి మండల రైతులను ఆయన ఆహ్వానించారు. అనంతరం రాపల్లి కోట గ్రామానికి చెందిన పాడి రైతులు ప్రొఫెసర్ డాక్టర్ ఏకాంబరం ను, ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ స్వీకరించిన మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబును శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిన్ కార్తికేయన్, డాక్టర్ గోపాల కృష్ణమూర్తి, డాక్టర్ వెంకన్న తోపాటు వెటర్నరీ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

## బతుకమ్మ - దసరా ఉత్సవాలు శాంతియుతంగా జరగాలి

### గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే బతుకమ్మ దసరా ఉత్సవాలు గ్రామంలో శాంతియుతంగా, ఆనందంగా నిర్వహించేందుకు ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలంతా కలసి ఉండి గొడవలు లేకుండా సహకరించాలి. పండుగలు మన సంస్కృతిని ప్రతిబింబించే వేడుకలు కాబట్టి వాటిని ప్రశాంత వాతావరణంలో జరపడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా ఉత్సవాలు గ్రామ ఏకతను, సౌభ్రాతృత్వాన్ని చూపించే అవకాశాలు. ప్రతి ఒక్కరూ సహకరిస్తే పండుగలు విజయవంతంగా జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొని పండుగలకు అవసరమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా, శాంతి భద్రతల పర్యవేక్షణలో కూడా సహకరించేందుకు అంగీకరించారు. గ్రామ అభివృద్ధి కమిటీ తరఫున గ్రామ ప్రజలందరికీ పిలుపునిస్తూ,ప్రశాంతతతో పండుగలు జరపడం ద్వారా మన గ్రామ ప్రతిష్ఠ పెరుగుతుంది అని తెలియజేశారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మహాదేవపూర్ సెప్టెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వేమునూరు గోపి తండ్రి ఇటీవల మరణించగా ఆయన దశదినకర్మలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. మృతుని ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మోహన్ రెడ్డి, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, అలీమ్ ఖాన్ , రవీందర్ రెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదాన వితరణ కార్యక్రమం

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం):** సూర్యాపేట పట్టణం 22 వ వార్డు దుర్గామాత ఉత్సవ కమిటీ 19 వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఎలుగురి అలివేలు చంటిబాబు, వల్దాస్ దేవేందర్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్, ఆరే కటిక సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు జమాల్ పూరి పండరినాథ్ కుంద మల్ల శేఖర్, ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారిని ఘనంగా పూజిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. అన్నదాన కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృధా చేయకూడదని తెలిపారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొబ్బిళ్ళ కరుణాకర్ ,కోశాధికారి చీకూరి సాయి, గౌడ్, ఎలగూరి నాగరాజు, సుజాత, జమాల్ పురీ సంతు,బాలాజీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం):** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... జాతీయ సేవ పథకంలో విద్యార్థులు భాగస్వామ్యం కావడం వలన నా కోసం కాదు మీ కోసం అనే స్ఫూర్తిని ఏర్పరచుకుంటారని తెలిపారు. విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా ఎన్ఎస్ఎస్ లో చేరడం ద్వారా సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథం ,నాయకత్వ లక్షణాలు అలవరచుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు



మధుసూదన్, సృజన, ఎన్ సి సి కోఆర్డినేటర్ నాగు నాయక్, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 24(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు.మరిపెడ మండలంలోని భూక్యా తండా గ్రామపంచాయతీ చెందిన వారు వివిధ అనారోగ్య కారణాలతో ముగ్గురు సీఎం ఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా లక్ష 35000 వేలు మంజూరు అయ్యాయి.బాధ్యత కుటుంబాలకు చెక్కులను అందజేశారు..మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేదల వరమని అన్నారు..పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, యువజన నాయకులు నరేష్ నాయక్,భూక్యా తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ బిక్కు,




బావోజి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు జగదీశ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## జీపీలకు రావాల్సిన నిధులు

# విడుదల చేయాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి



**కోదాడ, సెప్టెంబర్ 24 (నినాదం):** గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని భూపాల్ రెడ్డి విమర్శించారు..కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే దుస్థితి లేక మోకం చాటేస్తూ ఎన్నికల నిర్వహణలో అలసత్వం చూపిస్తుందనీ అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులు సేవా గుణం అలవర్చుకోవాలి

## ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య




**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం):** విద్యార్థులు సేవ గుణం అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అన్నారు. బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక సేవ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనేలా చేసి వారిలో సేవా దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఎన్ఎస్ఎస్ ఏర్పాటైందన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ సామాజిక సేవ ద్వారా సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ %శ్రీ%, కోఆర్డినేటర్ చీకూరి కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గోరంట్ల నవీన్, అధ్యాపకులు విడిఎస్ ప్రసాద్, గురవయ్య ,సైదులు, ప్రతాప్, రమేష్, కుమారస్వామి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

# మరిపెడ విద్యార్థి

**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 24(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని మరిపెడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మరియు సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ బుధవారం తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాంపులో పాల్గొన్న ఎస్కే. అఫ్రీన్ ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనందుకు విద్యార్థిని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జె.రాజకుమారి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనా చారీ, ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు అభినందించారు.



## అన్నపూర్ణ దేవిగా

## దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం):** సూర్యాపేట పట్టణం 22వ వార్డు అటుకుల బజార్ లో కొలువై ఉన్న అమ్మవారు బుధవారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారికి పసుపు రంగు వస్త్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారిని పూజిస్తే ఆకలిదప్పులు తీరుతాయని అన్నారు. అదేవిధంగా శనివారం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వార్డు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## గాయత్రి అలంకరణలో

## దర్శనమిచ్చిన అమ్మవారు

**మహాదేవపూర్ సెప్టెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో వెలసిన అమ్మవారి మండపాల వద్ద మూడవరోజు బుధవారం అమ్మవారు గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని దుబ్బగూడం వద్ద అమ్మవారి మండపంలో ఇరవై ఒక్కసార్లు హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి



**ధర్మారం సెప్టెంబర్ 24 (నినాదం) :** మండలంలోని మల్లాపూర్ గ్రామం నుండి పెగడపెల్లి మ్యకవెంకయ్యపల్లె వరకు 11.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డును రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రోజున అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర గిరిజన శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణానికి ఇటీవలే సుమారు 740 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిం దని,అదే విధంగా గిరిజన,లంబాడీ తండాల్లో గిరిజన భవన్ నిర్మాణాలకు మరియు కల్వర్టుల నిర్మాణానికి సుమారు ముప్పై నుండి ముప్పై ఐదు కోట్ల రూపాయలు అంచనాలను కూడా సిద్ధం చేయడం జరుగుతుందని,అట్టి నిధుల విషయంలో కూడా ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని వారు కూడా ఇట్టి విషయం పైన సానుకూలంగా స్పందించారని, గతంలో ట్రైబల్ వెల్ఫేర్ నుండి మంజూరు అయిన 12 కోట్ల రూపాయల కీచులాటపల్లె రోడ్డు,బుద్దేశ్ పల్లె,దుబ్బాల గూడెం రోడ్ల పనులు ఇప్పటికే పురోగతితో ఉన్నాయని,ఈ రహదారుల కనెక్టివిటీ స్థానికంగా ఉన్న ప్రజలకు రైతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గిరిజన లంబాడీ తండాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల్లో బతుకమ్మ సంబురాలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 24 (నినాదం):** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరు పుకున్నారు.. తీరొక్క రంగు రంగుల పూలతో చేసిన బతుకమ్మలను కళాశాల మైదానంలో పెట్టి మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు బతుకమ్మ ల చుట్టూ తిరుగుతూ ఆటపా టలతో సంబరాలను జరుపుకున్నారు. కళాశాల మైదానం రంగుల హరివిల్లు గా మారింది. బతుకమ్మ పాటలతో డాన్స్ లతో కళాశాల మైదానం మార్మోగిపోయింది.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోట ఉష , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, జ్యోత,మయూరి, మంజుల మాధ వి,రేణుక, స్మిత, స్వర్ణలత,రజిత, రాఘవేంద్ర చారి, రాయలింగు,పాషా,శ్రీధర్ వాసీద్,కృష్ణ, అరవింద్,సుదర్శన్ సమ్మయ్య సరేందర్ శేఖర్ మనోహర్ శ్యాం,రాజలింగు,రవి,పద్మ తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యార్థిని



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం) :** పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 13న జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని ఎ. సింధు 9వ తరగతి సత్తా చాటింది. ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ సింధును అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్స హిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ అల్లంకి రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**పాఠశాల అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి**

**మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని సెప్టెంబర్ 24(నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జెబిఎస్ స్కూలు, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందు బాటులో ఉండాలన్నారు. పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. గురుకుల పాఠశాలలో డార్మటరీ మరమతు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే

**దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని సెప్టెంబర్ 24 (నినాదం) :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు మంథని నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## బతుకమ్మ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు



**మంథని సెప్టెంబర్ 24 (నినాదం) :** బతుకమ్మ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సురయ్యపల్లి మాజీ వార్డు సభ్యుడు పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ తెలిపారు. బుధవారం గ్రామంలో పర్యటించి బతుకమ్మ నిమజ్జనం చేసే పలుచోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తన సొంత ఖర్చులతో ఏర్పాట్లు పూర్తి చేశారు . మహిళలు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సోదరులు శ్రీనుబాబు సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి పనులు చేపడతానని ఆయన అన్నారు.

# జూనియర్ కళాశాల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**మంథనిటౌన్, సెప్టెంబర్24 (నినాదం):** మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో ఈ కళాశాల నుంచి శ్రీజ ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం అన్నారు. కళాశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుం దన్నారు. అకడమిక్ క్లాసులు మాత్రమే కాకుండా ఎంసెట్ నీట్, క్లాట్ మొదలైన పోటీ పరీక్షలకు సైతం విద్యార్థులను సిద్ధం చేస్తున్నా మన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువు రుని అలరించాయి. ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, రిటైర్డ్ ప్రినిపాల్ అంబరీష్, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుప తి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి,శ్రీదేవి, సబిత, మౌని క, సురేష్, దీపారాణి, సిబ్బంది రాజన్న, అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## శివుడి విగ్రహానికి, ఆంజనేయస్వామి దేవాలయ నిర్మా ణానికి విరాళం

**మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 24 (నినాదం):** సుల్తానాబాద్ మండలందుబ్బపల్లి గ్రామంలో నూ తనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయానికి సర్పంచ్ల ఫోరం మాజీ మండల ఆ ధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, బుధవారం నిర్మా ణ పనులను సందర్శించి 11 వేల 116 రూపాయ ల విరాళాన్ని అందజేశారు. అలాగే గర్రెపల్లి గ్రామం లో శివుని విగ్రహనిర్మాణ పనులను సందర్శించి త న వంతు సహకారంగా పడాల అజయ్ గౌడ్ 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సం దర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ,దు బ్బపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయనిర్మాణానికి మొ త్తం గ్రానైట్ పనుల కోసం ఖర్చుఅయ్యేలక్ష రూపాయలు రమ ఎంటర్ప్రైజెస్స హకా రంతో నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడమే ప్రధాన ధ్యేయం

**ప్రజాన్యాయానికి కొత్త శకం**

**ఈ ఘనత నేటి యువతకు స్ఫూర్తి**

**పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి నియామకం**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 23 (నినాదం) :** కృషి పట్టుదల అయన సొంతం న్యాయం అనే పదం పుస్తకాల్లో మాత్రమే కాకుండా, ప్రతి సామాన్యుడి జీవితంలో సజీవంగా ఉండాలని విశ్వసించిన న్యాయవాది దొంకెన రవి, నేడు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియా మకం కావడం ఆయన దీర్ఘకాల కృషికి వెలుగు పూసిన ఘనత ఆయనదే. సాధారణ కుటుంబంలో పుట్టి,కష్టనష్టాల మధ్యన చదువుకుని న్యాయరంగంలో అడుగుపెట్టిన రవి ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి, బలహీన వర్గాల హక్కుల కోసం ఎంత గానో పోరా దారు. న్యాయం కోసం ఆయన చేసిన నిస్వార్థ పోరాటం, ఆయనను నేడు ఈ గౌరవ స్థానానికి తీసుకొచ్చింది. అయన ప్రయాణం న్యాయవాదిగా ప్రారంభమై,ఒక్క వ్యక్తి కోసం కాదు. సమాజం మొత్తం కోసం సాగింది. అన్యాయం ఎదుర్కొంటున్నవారికి బలంగా అండగా నిలిచి, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడమే ఆయన ప్రధాన ధ్యేయం. న్యాయం కొద్దిమందికే కాదు,ప్రతి బలహీనుడి హక్కు అన్న నమ్మకంతో పని చేసిన ఆయన,నేడు న్యాయరంగంలో ఒక ప్రేరణాత్మక ఆదర్శంగా నిలిచారు. రవి పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నీ అమ్మకం, కేవలం ఒక వ్యక్తిగత విజయమే కాదు. ప్రజా న్యాయానికి దక్కిన గౌరవం,పేదల న్యాయం కోసం నడి చిన ప్రతి అడుగుకి లభించిన గుర్తింపు. ఈ ఘనత,నేటి యువతకు స్పష్టమైన సందేశం ఇస్తోంది.. పట్టుదల,అంకితభావం,కృషి ఉంటే ఎవరైనా సమాజానికి వెలుగునిచ్చే స్థాయికి ఎదగవచ్చని దొంకెన రవి నిరూపిం చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకో,వంట వార్పు కార్యక్రమాలలో ప్రధాన భూమిక పోషించారు. ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నారు. అయన చేసిన సేవలు వెల కట్టలేనివి పలువురు కొనియాడారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణా రావు,మంత్రి శ్రీధర్ బాబు,మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్,ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మె ల్సీ విజయశాంతి,కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు న్యాయవాదులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంథనిలో నేడు రెడ్డి సంఘం బతుకమ్మ వేడుకలు

**మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**



**మంథని టౌన్ సెప్టెంబర్ 24 (నినాదం):** మంథని పట్టణంలోని రెడ్డి సంఘంలో బతుకమ్మ వేడుకలను నిర్వహి స్తున్నట్లు మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేం దర్ రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువా రం ఉదయం మంథని రెడ్డి సంఘం అధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రెడ్డి సంఘం భవనం వద్ద బతుకమ్మ పేరు వబడునని, రెడ్డి సంఘం సభ్యులు ఎవరికి చేతనైన పువ్వులు, చేతనైన సహాయం చేసి మన రెడ్డి సంఘం అధ్వ ర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయగలరని సురేందర్ రెడ్డి కోరారు.

## అక్రమంగా నిర్మించిన భవనాలను అనాధ ఆశ్రమాలకు లేదా సంక్షేమ హాస్టళ్లకు కేటాయించాలి

**డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



**మంథనిటౌన్, సెప్టెంబర్24 (నినాదం):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో అక్రమంగా నిర్మిం చిన రెండంతస్తుల నిర్మాణాన్ని పోలీస్ బందోబస్తు నడుమ ప్రోక్లైన్లతో మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారని అలాగే మంథని పట్టణంలో ఇంకా అనేక అక్రమ నిర్మాణాలు నిర్మించి ఉన్నాయని కొన్ని అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశాలు ఇవ్వడం కంటే అక్రమంగా నిర్మించిన భవనాలను అనాథ ఆశ్రమాలకు లేదా సంక్షేమ హాస్టళ్లకు కేటాయించే గొప్ప ఆలోచన చేయాలని బుధవారం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల సురేష్ డిమాండ్ చేశారు. అక్రమ భవనాలను కూల్చడం వలన ప్రభుత్వానికి ఖర్చు అధికారులకు నిందలు తప్ప మరేం మిగలవని అవే అక్రమ భవనాలను కూల్చకుండా పూర్తిగా నిర్మాణమైన తర్వాత వాటిని అనాధ ఆశ్రమాలకు లేదా సంక్షేమ హాస్టళ్లకు లేదా నిరుద్యోగులకు ఉపయో గపడే స్టడీ సర్కిల్ లకు, లైబ్రరీలకు కేటాయించాలని ఆయన సూచించారు. అక్రమంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ భవనాన్ని స్టడీ సర్కిల్ కు లైబ్రరీకి, సదరు కౌన్సిలర్ అక్రమంగా ప్రధాన రహదారి పక్కన నిర్మించిన అక్రమ భవనాన్ని ఎస్టి గిరిజన సంక్షేమ హాస్టళ్లకు కేటాయించాలని ఆయన అన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వాలు నిధులను కేటాయించి ప్రభుత్వ శాఖలకు భవనాలను నిర్మించే కంటే అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రభుత్వ శాఖలకు ఉపయోగించుకోవాలని అయినా తెలిపారు. ఇలాంటి మంచి నిర్ణయాలు చేయడంలో అధికారులు ముందుండాలని ఇలా చేయడం వలన ఇకనైనా అక్రమ భవనాలను నిర్మించే వారిలో మార్పు వస్తుందని ఆయన తెలిపారు.

## జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య



**ధర్మారం సెప్టెంబర్24 (నినాదం) :** మండలంలోని పత్తి పాక గ్రామంలో పిల్లలు కలగడం లేదని యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ రావు పేట గ్రామం రామడుగు మండలానికి చెందిన దాసరి రాజశే ఖర్, ఆయన పెద్దమ్మ కొడుకు మోదం పెళ్లి అంజయ్య ఇంటికి వచ్చి పెళ్లి అయి పది సంవత్సరాలు అయినా పిల్లలు కావడంలేదని జీవితంపై విరక్తి చెంది పత్తిపాక చెరువు కట్టమీద గడ్డి మందు తాగి ఆత్మహత్య ఈనెల 21వ తేదీ చేసుకున్నాడు. అతడిని వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 23వ తేదీన చనిపోయాడని మృతుడి తల్లి దాసరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

## జిల్లాలో బతుకమ్మ సంబురాలు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24(నినాదం) :** దసరా పండుగ సందర్భంగా దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు రోజంతా రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి సాయంత్రం వేళ వారికి అనుకూలమైన ప్రదేశంలో అందరితో కలిసి బతుకమ్మ ఆడడం సందడిగా మారింది. రాత్రివేళ ఆలయ ప్రాంగణాలలో వీధుల్లో బతుకమ్మలను ఒక చోట చేర్చి పాటలతో మహిళలు సందడి చేస్తున్నారు. కొన్ని వీధుల్లో బతుకమ్మ కోసం దీపాలు ఏర్పాటు చేసి సౌండ్ బాక్స్ లు పెట్టి బతుకమ్మ పాటలతో సందడి చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 11 గంటల వరకు బతుకమ్మ సందడి నెలకొంది.



## సిద్దిపేట్ అడ్వకేట్స్‌ను తక్షణమే అరెస్టు చేయాలి




**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట్ అడ్వకేట్స్ ను తక్షణమే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రత్నం బుధవారం ప్రకట నలో డిమాండ్ చేశారు. భారత అత్యున్నత న్యాయస్థానం, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై కులపరమైన వ్యాఖ్యలు చేసిన ఇద్దరు సిద్దిపేట్ అడ్వకేట్స్ సభ్యత్వాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ రద్దు చేయాలన్నారు. అలాగే సిద్దిపేట్ బార్ కౌన్సిల్ సైతం వారు న్యాయవాద వృత్తిలో కొనసాగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ ఇద్దరు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్సీ ,ఎస్టీ న్యాయవాదులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ అడ్వకేట్స్ చేసిన అవమానకర వ్యాఖ్యలతో మొత్తం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ ల గౌరవం దేశంలో పోయిందన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**పేదల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**





**పెద్దపల్లి రూరల్,సెప్టెంబర్ 24 (నినాదం) :** పెద్దపల్లి మండలం అందుగులపల్లి మరియు దేవుని పల్లి గ్రామాల్లో బుధవారం రోజున రూ.28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావు అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి మం డలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవుని పల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది న్నర కాలంలో అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంట లు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్,చింతపండు సంపత్,బొక్కలా సంతోష్,అర్కూటి సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మన్,అశోక్, కార్యకర్తలు, అభిమానులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు,పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్క సమాచారంతో వ్యభిచార ముఠా గుట్టురట్టు

**కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**




**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 ( నినాదం) :** గత కొన్ని నెలలుగా నిర్మల్ పట్టణ పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతంలోని ఒక ఇంటిని కేంద్రంగా చేసుకొని కొందరు మహిళలు కలిసి వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని, పక్కా సమాచారం రావడంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిని చుట్టుముట్టి, లోపలికి వెళ్లి వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్న మహిళలను, ఒక బాధితురాలిని, అలాగే ఒక విటుడిని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వ్యభిచార వ్యాపారం వెనుక మరిన్ని వివరాలను విచారణలో సేకరించటం జరుగుతుందన్నారు. ఒక మహిళా కొంత మంది మహిళలకు మాయ మాటలు చెప్పి, డబ్బు ఆశచూపి వ్యభిచార రంగంలోకి దింపుతుందని అన్నారు. ఇలా ప్రతి రోజు కొంత మంది మహిళలను తీసుకుని వచ్చి వితులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చి ఇట్టి వ్యాపారం నాడుపుతుందని వివరించారు. వ్యభిచారం నడిపిస్తున్న మహిళ మాయ మాటలతో ఎంతో మంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకోవడం జరిగినదని అన్నారు. డబ్బులు సులబంగా సంపాదించవచ్చు అనే అత్యాసతో మహిళలు చట్ట వ్యతిరేక పనులు చేయటం జరిగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాపారంలో చాలామంది ఉన్నట్టు విచారణలో తేలిందని తెలిపారు. పట్టుబడిన స్థలంలో పోలీసులు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారందరినీ పోలీసులు అదుపులోకి తీసుకొని, పిటా చట్టం కింద కేసు నమోదు చేశారని ఎస్పీ వివరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఇలాంటి కార్యకలాపాల వలన సమాజంలో యువత దారి తప్పే ప్రమాదం ఉందని, కుటుంబాలు నాశనం కావచ్చని హెచ్చరించారు. వ్యభిచార గృహాలు అనేవి కేవలం అనైతికతకే కాదని, మాదక ద్రవ్యాలు, మద్యం, నేరాలకు కేంద్రాలుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కాబట్టి పోలీసులు ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. మహిళల గౌరవ రక్షణ, యువత భవిష్యత్తు పరిరక్షణ, సమాజ నైతిక విలువల పరిరక్షణ కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాలలో ఇలాంటి అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే 100 నంబర్కి, లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "సమాజ శ్రేయస్సు, ప్రజల భద్రత మా లక్ష్యమని, నిర్మల్ పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని ఎస్పీ స్పష్టం చేశారు. అరెస్ట్ చేసిన వారి వివరాలు, నిర్మల్ లోని శాంతి నగర్ కు చెందిన నాఫీస్ బేగం, నిర్మల్ కు చెందిన బిల్కిస్ చాంద్, గాజులపేట్ కు చెందిన మహమ్మద్ ఇర్షాద్ లను పట్టుకుని వారి వద్ద నుంచి, 2 మొబైలు ఫోన్ లు, కాండోమ్ ప్యాకెట్లు, మద్యం సీసాల వస్తువులను పోలీసులు స్వాదీన పర్చుకున్నట్లు ఎస్పీ వివరించారు.



### పెబ్బేరులో అంతర్జాతీయ
## మత్స్య రవాణా ప్రాసెసింగ్ కేంద్రం
### స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం)**

వనపర్తి జిల్లాలో అంతర్జాతీయ మత్స్య రవాణా, ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థలాన్ని పరిశీలించారు.బుధవారం పెబ్బేరు మండలం వై శాకాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు163, 162,143 లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం పెబ్బేరు మండలం తోమాలపల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**పెబ్బేరులో ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**

రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెబ్బేరు మున్సిపాలిటీ లోని మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపుకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డి.ఎ.పి, పొటాషియం, ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్‌లో ఎరువుల అవసరాలపై వివరాలు తెలుసు కున్నారు. పెబ్బేరు తహసిల్దార్ మురళి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



### పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా
# ఇందిరమ్మ ఇండ్లు

### పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం):**



పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడంజరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆరెంపుల గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణం పూర్తి చేసిన జెల్ల విజయ కుమారి, చెన్నబోయిన నరేష్, షేక్ నాగుల్ పాషా, చిర్ర రాజ్యం, సమర్థపు మమత, షేక్ రంజాన్ పాషా, బండి రవి లకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిర్ర రాజ్యం ఇంట్లో మంత్రి, కలెక్టర్, సిపి లు భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పోరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. పేదప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. గత పాలకులు పేదల సొంతింటి నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని, ధనార్జన కోసం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయంలోనే కూలిపోయిందని అన్నారు. గత పాలకులు చేసిన భారీ అప్పులు, కుదేలైన ఆర్థిక వ్యవస్థ ఉన్న సమయంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజక వర్గంలో నేడు గృహప్రవేశాలుజరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. 15 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ద్వారా శంకుస్థాపన చేశామని, సన్న వడ్లకు క్వింటాకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్అం దిస్తున్నామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరెంపుల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 6 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోష కరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. మన ఖమ్మం జిల్లాలో మొదటి విడత క్రింద 16 వేల 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే 14 వేలకు పైగా ఇండ్లు మార్కింగ్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 142 కోట్ల రూపాయలు 10 వేల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. అనంతరం ఆరెంపుల నుండి ఖమ్మం - వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా యన్.డి.ఆర్. గోదాము వరకు 77 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పశు సంవర్ధక ఉప కేంద్రం నూతన భవనం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలకు, ఎం.పి.పి.ఎస్. ఆరెంపులలో 13.50 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. అనంతరం ఆరెంపుల జెడ్పీ హెచ్.ఎస్. పాఠశాల ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను, మంజూరైన నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు హరినాథ బాబు, వెన్నపూసల సీతారాములు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో శ్రీదేవి, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






### ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే
## పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (నినాదం)**

ప్రధానమంత్రి ఆవాస్ యోజనసర్వే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఆదేశించారు. వనపర్తి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓలు, ఎంపీఓలు,పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ డాటా పూర్తి చేయాల్సి ఉందని, పంచాయతీ సెక్రటరీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. వనపర్తి జిల్లాలో ఎల్ (1) కింద 39,643 కుటుంబాలు ఉన్నాయని, ఇందులో కనీసం 27,205 కుటుంబాల వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉందని, ఇందులో ఇప్పటివరకు 33 శాతం మాత్రమే పూర్తి కావడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఏదుల, పానగల్, పెబ్బేరు మండలాలు చివరి స్థానంలో ఉన్నాయని సంబంధిత మండల ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారి చేయాల్సిందిగా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీ సెక్రటరీ రోజుకు 30 గృహాలను సందర్శించి సర్వే చేసి జియో ట్యాగింగ్ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. నిర్లక్ష్యం చేసే వాళ్ళ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలని, గడువులోపల సర్వే పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. రేపటి నుండి రోజు వారిగా సర్వే రిపోర్టు పంపించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఆర్డీఓ పి.డి ఉమాదేవి, హౌసింగ్ పీడీ విటోభ, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు

NINADAM CINEMA



## నేడు విడుదలవుతున్న
# పవన్ ఓజీ


పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యథాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

## సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

**తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఎస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.**




## నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ
### తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీవలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ - టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్
### శ్రమ వృథా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787